## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం



9లో..


# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం 23, అక్టోబర్ 2023 | 16 పేజీలు


## సద్దుల బతుకమ్మ
# సంబురాలు



2 లో..

**ప్రభాతవార్త, సూర్యాపేట :** తొమ్మిది రోజులుగా రంగు రంగుల పూలతో నిలువెత్తు బతుకమ్మలను పేర్చి మహిళలు బతుకమ్మ పండుగను నిర్వహించగా ఎంతగానో ఆకట్టుకుంది. ప్రకృతి పూల పండుగగా పేర్కొంటున్న బతుకమ్మ పండుగ తెలంగాణ రాష్ట్రంలో అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకుంది. ఈ ఏడాది వర్షాభావ పరిస్థితుల కారణంగా పూల కొరత ఏర్పడినప్పటికీ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు తిలోదకాలివ్వకుండా పూల కొరతను అధిగమించి నిలువెత్తు బతుకమ్మలను పేర్చి ఆదివారం సద్దుల బతుకమ్మను మహిళలు అత్యంత ఘనంగా నిర్వహించారు.

2 లో..

**నిలువెత్తు బతుకమ్మలను పేర్చిన మహిళలు**

**ఆకట్టుకున్న ప్రకృతి పూల పండుగ**

**నేడు దసరా పర్వదినం**

## ఎమ్మెల్యే వైఖరితో
# ఇబ్బందులు పడ్డాం

### అందుకే రాజీనామా చేస్తున్నాం



2లో..

**కోదాడ రూరల్ ప్రభాతవార్త:** కోదాడ ఎంఎల్ఎ మల్లయ్య యాదవ్ వైఖరి ఏక పక్షంగా వుంది. షాడో ఎంఎల్ఏను ప్రోత్సహించి పదవుల కారణంగా అనేక ఇబ్బందులు, అవమానాలు ఎదుర్కొన్నామనీ, ఇక వాటిని సహించలేక పార్టీకి రాజీనామ చేసి కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు నిర్ణయించుకున్నామని, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బుర్రా సుధారాణి పుల్లారెడ్డి, అనంతగిరి మండల ఎంపీపీ చుండూర్ వెంకటేశ్వరరావులు తమ ఆవేధన వ్యక్తం చేశారు.

## నలుగురు బిజెపి
# అభ్యర్థుల ఖరారు

2 లో..

**సూర్యాపేట టికెట్ దక్కించుకున్న సంకినేని**

**మొదటి లిస్టులో రాజగోపాల్‌రెడ్డికి దక్కని చోటు**

**ప్రభాతవార్త, సూర్యాపేట :** బిజెపి కేంద్ర ఎన్నికల కమిటీ పలు దఫాలుగా సమావేశమై లోతుగా చర్చించి ఎట్టకేలకు ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల మొదటి జాబితాను ఆదివారం విడుదల చేసింది. రాష్ట్రంలోని 119 స్థానాలకు గాను మొదటి విడతగా 52 మంది అభ్యర్థుల పేర్లు అధికారకంగా ఖరారు చేసింది. బిసిలకు 16, ఎస్సీలకు 8, ఎస్టీలకు 6, మహిళలకు 12, ఓసిలకు 10 సీట్లు కేటాయించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 నియోజకవర్గాలకు గాను నాలుగు నియోజకవర్గాల అభ్యర్థులను మాత్రమే బిజెపి ఖరారు చేసింది.









## బీఆర్ఎస్ పార్టీతోనే సంక్షేమం అభివృద్ధి



2లో..

**కోదాడ రూరల్, ప్రభాతవార్త :** అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి పార్టీ అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ గెలుపుకు కృషి చేస్తామని కోదాడ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ మాజీ ఇంచార్జ్ కనుమంతరెడ్డి శశిధర్‌రెడ్డి, కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణలు అన్నారు.

# నలుగురు బిజెపి అభ్యర్థుల ఖరారు

(మొదటి పేజీ తరువాయి..)

సూర్యాపేట నుండి సంకినేని వెంకటేశ్వరరావు, తుంగతుర్తి నుండి కడియం రామచంద్రయ్య, నాగార్జునసాగర్ నుండి కంకణాల నివేదితారెడ్డి, భువనగిరి నుండి గూడూరు నారాయణరెడ్డి పేర్లు ప్రకటించారు. కోదాడ, హుజూర్‌నగర్, మిర్యాలగూడ, దేవరకొండ, నల్లగొండ, మునుగోడు, నకిరేకల్, ఆలేరు నియోజకవర్గాల అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది. మొదటి జాబితాలో మునుగోడు నుండి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి టికెట్ ఖరారు చేయలేదు. పలు రాజకీయ కారణాలే ఇందుకు కారణమని పార్టీ శ్రేణులు పేర్కొంటున్నాయి. ఇదిలా ఉండగా సంకినేని వెంకటేశ్వరరావు 1999లో తుంగతుర్తి నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2014లో ఆయన భారతీయ జనతా పార్టీలో చేరారు. ప్రస్తుతం బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పనిచేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం నుండి బిజెపిలో క్రియాశీలకంగా పనిచేస్తూ పలు పార్టీ పదవులను నిర్వహించారు. ప్రజా సమస్యలపై పోరాడుతున్నారు. గత మూడు రోజులుగా సూర్యాపేట నియోజకవర్గంలో సంకినేని వెంకటేశ్వరరావు ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో బిజెపి తరపున పార్టీ ప్రచారంలో ముందు వరుసలో నిలిచారు. నాగార్జునసాగర్ నుండి కంకణాల నివేదితారెడ్డి 2018 అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి పాలయ్యారు. బిఎస్సీ జెనెటిక్స్ పూర్తి చేసిన ఆమె బిజెపిలో కొనసాగుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి పార్టీ బలోపేతానికి కృషి చేస్తుంది. మరోసారి పార్టీ అధిష్టానం ఆమెకు పోటీ చేసే అవకాశం కల్పించింది. తుంగతుర్తి నియోజకవర్గం నుండి కడియం రామచంద్రయ్య పోటీలో నిలిచారు. కొ ంత కాలంగా పార్టీలో వివిధ పదవులను నిర్వహిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేసు _న్నారు. పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ పార్టీ శ్రేణులకు అండగా ఉంటూ తనదైన శైలిలో ముందుకు సాగుతున్నారు. భువనగిరి నుండి సీటు పొందిన గూడూరు నారాయణరెడ్డి కూడా సీనియర్ నాయకుడు. భువనగిరి ప్రాంతంలో పార్టీని బలోపేతం చేయడంలో తన వంతు కృషి చేస్తున్నారు. పలు పార్టీ పదవులను నిర్వహించారు. బిజెపి అధిష్టానం ఆయన సేవలను గుర్తించి ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం కల్పించింది. కేంద్ర బిజెపి ఎన్నికల కమిటీ సభ్యులు టిక్కెట్ సాధించిన అభ్యర్థులకు ఫోన్‌లు చేసి ప్రచారం ప్రారంభించాల్సిందిగా ఆదేశించారు. దీంతో టిక్కెట్లు ఖరారు అయిన బిజెపి అభ్యర్థులు ప్రచారాన్ని మరింత ముమ్మరం చేయనున్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఎన్నికల్లో ప్రచార ఆయుధాలుగా ఉపయోగించనున్నారు.

# సద్దుల బతుకమ్మ సంబురాలు

(మొదటి పేజీ తరువాయి..)

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సద్దుల బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. పిల్లలు, పెద్దలు అ ంతా కలిసి మెలిసి చప్పట్లు కొడుతూ పాటలు పాడుతూ వీధుల్లో ఆడిన సద్దుల బతుకమ్మ వేడుకలు చూసే వారిని ఆకట్టుకున్నాయి. ఎంగిలి పువ్వుతో బతుకమ్మ వేడుకలను ప్రారంభించి సద్దుల బతుకమ్మతో ముగించారు. నేడు దసరా పర్వదినాన్ని జరుపుకోనున్నారు. దేశ విదేశాల్లో సైతం సద్దుల బతుకమ్మ, దసరా వేడుకలు జరుపుకోవడం గుర్తించదగిన విషయం. మహిళలు పాడే బతుకమ్మ పాటలు ఎంతో ఉత్తేజాన్ని, ఆనందాన్ని కలిగించాయి. నల్లగొండ, యాదాద్రి భువనగిరి, సూర్యాపేట జిల్లాల్లో సద్దుల బతుకమ్మ వేడుకలు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు మిన్నంటేలా జరుపుకున్నారు. పలువురు మహిళా ప్రజాప్రతినిధులు కూడా వేడుకల్లో పాల్గొన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్ర ంలో సద్దుల చెరువు వద్ద వేడుకలు అట్టహాసంగా జరిగాయి. అంతే కాకుండా పట్టణంలోని పలు వీధుల్లో మహిళలు నిలువెత్తు బతుకమ్మలను పేర్చి ఆనందోత్సాహాలతో వేడుకలు జరుపుకున్నారు. ఇదిలా ఉండగా నేడు దసరా పర్వదినం సందర్భంగా శమీ పూజలు నిర్వహించనున్నారు. ఆలయాల్లో పూజల నిర్వహణకు నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేశారు. హిందువులకు ముఖ్యమైన పండుగ. ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుండి అశ్వయుజ శుద్ధ నవమి వరకు తొమ్మిది రోజులు దేవీ నవరాత్రి ఉత్సవాలు జరుపుకుంటారు. 10వ రోజు విజయదశమి పర్వదినాన్ని జరుపుకుంటారు. శక్తి ఆరాధనకు ప్రాధాన్యత ఇచ్చే పండుగ. రాముడు రావణుడిపై గెలిచిన రోజుగా పేర్కొంటారు. పాండవులు వనవాసం వెళ్తూ జమ్మి చెట్టుపై ఉంచిన తమ ఆయుధాలను తిరిగి తీసిన రోజుగా చెబుతుంటారు. రావణ వధ, జమ్మి ఆకుల పూజ చేయడం ఆనవాయితీగా వస్తుంది. జగన్మాత అయిన దుర్గాదేవి మహిషాసురుడు అనే రాక్షసుడితో తొమ్మిది రాత్రులు యుద్ధం చేసి అతడిని వధించిన విజయం పొ ందిన సందర్భాన్ని పురస్కరించుకుని పదవ రోజు విజయదశమి పర్ వదినాన్ని నిర్వహిస్తారు. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా విజయదశమి పండుగ జరుపుకుంటారు. విజయదశమి రోజు శ్రవణ నక్షత్రం ఉంటుంది. నక్షత్ర మండలంలో శ్రవణ నక్షత్రం చెవి ఆకారంలో ఉంటుందని పేర్కొంటారు. విజయదశమి రోజు కొత్త విద్యలు నేర్చుకుంటే మంచిదంటారు. జమ్మి చెట్టును పూజించడం లక్ష్మీ ప్రదమని పురాణాలు చెబుతున్నాయి. శమీ వృక్షం సువర్ణ వర్షం కురిపిస్తుందని శాస్త్రాల్లో పేర్కొంటున్నారు. జమ్మి చెట్టు ఆకులను ఇంట్లోని పూజా స్థలంలో, నగదు పెట్టెల్లో ఉంచుతారు. దీంతో ధన వృద్ధి జరుగుతుందని విశ్వాసం. రావణాసురుడి వధకు గుర్తుగా రావణుడి దిష్టిబొమ్మను దగ్ధం చేసి బాణాసంచా కాలుస్తారు. దసరా రోజు ఉదయాన్నే తలంటుస్నానాలను ఆచరించి కొత్త బట్టలు ధరించి పిండి వంటలు చేసుకుని కుటుంబ సభ్యులు, మిత్రులతో ఆనందోత్సాహాలతో పండుగ జరుపుకుంటారు. జమ్మి చెట్టు వద్దకు వెళ్లి శమీ పూజలో పాల్గొని జమ్మి ఆకులను మార్చుకుంటారు. తల్లిదండ్రులు, పెద్దల ఆశీర్వాదం తీసుకుంటారు. వేడుకల నిర్వహణకు ఆలయాల్లో తగిన ఏర్పాట్లు చేశారు.













# బీఆర్ఎస్ పార్టీతోనే సంక్షేమం అభివృద్ధి



కోదాడ రూరల్, ప్రభాతవార్త :

అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి పార్టీ అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ గెలుపుకు కృషి చేస్తామని కోదాడ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ మాజీ ఇంచార్జ కనుమంతరెడ్డి శశిధర్‌రెడ్డి, కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణలు అన్నారు. ఆదివారం రాష్ట్ర రాజధానిలో మంత్రి కేటీఆర్ సమక్షంలో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్‌తో జరిపిన చర్చలు సఫలీకృతమయ్యాయి. బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సంక్షేమ ముడిపడి ఉందని, కోదాడ నియోజకవర్గంలో మళ్ళీ బీఆర్ఎస్ జెండా ఎగుర వేస్తామన్నారు. చిన్న చిన్న వ్యక్తిగత బేధాభిప్రాయాలే తప్ప పార్టీ పరంగా ఎటువంటి విభేధాలు లేవని వారు వెల్లడించారు. ఎమ్మెల్యే బొల్లంతో కలిసి పార్టీ విజయానికి కృషి చేస్తామన్నారు. వ్యక్తిగత బేధాభిప్రాయాలు పక్కన పెట్టి పార్టీ విజయం కోసం పార్టీ నిర్ణయించిన అభ్యర్థుల గెలుపు కోసం పనిచేయాలని మంత్రి కేటీఆర్ సూచించారు. ఆ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు తక్కినపల్లి రవీంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వైఖరితో ఇబ్బందులు పడ్డాం

(మొదటి పేజీ తరువాయి..)

ఆదివారం ఆయన స్వగృహంలో జరిగిన ప్రెస్‌మీట్‌లో వారు మాట్లాడుతూ..తాము ఎన్నో యేళ్ళుగా రాజకీయాలలో వున్నా గతంలో వున్న ఎంఎల్ఏలు ఎవరూ పదవుల కోసం డబ్బులు వసూలు చేసి, డబ్బులు వసూల్ చేశాడని ఆరోపించారు. గతంలో వున్న పార్టీలలో తమకు గౌరవం దక్కగా, ఈ పార్టీలో అవమానాలే దక్కాయన్నారు. తన అనుచరులతో ప్రతీ పథకంలో కమీషన్లు వసూలు చేయించాడని, ఇవ్వని సొంత పార్టీ కార్యకర్తలపై కేసులు పెట్టించాడన్నారు. నియోజకవర్గంలో షాడో ఎంఎల్ఏను తయారు చేసి అనేక దందాలు చేసాడన్నారు. ఆయన నిరంకుశ వైఖరి వల్ల పార్టీలో తమకు స్వేచ్ఛ లేకుండా పోయిందని, అందువల్లే తాము పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. నల్లగొండ ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. ఈ సమావేశంలో మాజీ పీఏసీఎస్ చైర్మన్ బుర్ర నరసింహా రెడ్డి, సర్పంచ్‌లు కూరపాటి భూపతి, బానోతు వెంకటేశ్వర్లు, నాయకులు కత్రం నాగేందర్ రెడ్డి, గనుకల స్వరూప, కబీర్ తదితరులున్నారు.

# బాలరాముని దర్శించి తరించిన భక్తజనం

## -భక్తుల దర్శనఅనంతరం అయోధ్యకు బయలుదేరిన బాలరాముడు



భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త:

అయోధ్యలో నిర్మితమవు న్న రామ మందిరం ఆవరణంలో సరయు నది తీరం వద్ద నిర్మించనున్న ఉపాలయాలలో ప్రతిష్ట చేయనున్న బాలరాముని ప్రతిమ ఆదివారం భద్రాచలం శ్రీనృసింహా సేవా వాహిని సంస్థ వారి ఆధ్వర్యంలో ప్రత్యేక రథంపై ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆలుగడ్డకు చెందిన దానధర్మా చారిటబుల్ ట్రస్ట్ వారు భార్గవ్ పిక్చర్స్ వారు తయారుచేసిన బాలరాముడి విగ్రహాం అయోధ్యలోని సరయు నది తీరంలో ఒక ప్రాంతంలో ప్రతిష్ట కానున్నది. అయోధ్య బాలరాముడి విగ్రహాన్ని దర్శించుకునేందుకు నృసింహా సేవా వాహిని సంస్థ వ్యవస్థాపకులు డా. కృష్ణ చైతన్య స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ..ఆయోధ్య ఆథారిటీ వారు నిర్ణయించిన సరియు నదీ తీరంలో ఒక ప్రాంతంలో ప్రతిష్ట కానున్న బాలరాముణ్ణి దక్షిణ అయోధ్యగా విరాజల్లుతున్న భద్రాద్రి దివ్య క్షేత్రానికి వచ్చి భక్తులకు దర్శనభాగ్యాన్ని కల్పించాలని ఆ అదృష్టం ప్రతి ఒక్క రామభక్తునికి దక్కాలని అన్నారు. భద్రాద్రి దివ్య క్షేత్రానికి తీసుకువచ్చినట్లు తెలియజేశారు. ఆళ్ళగడ్డ నుండి బయలు దేరి గుంటూరు, రామనామక్షేత్రం, అంగళకుదురు, వాసదాసస్వామి ఆశ్రమం మీదుగా శ్రీసీతారామచంద్రస్వామి వారి దివ్యక్షేత్రమైన భద్రాచలం చేరుకున్న స్వామి వారు ఇక్కడ భక్తుల దర్శనానంతరం హైద్రాబాద్ మీదుగా అయోధ్య చేరనున్నట్లు కృష్ణచైతన్య తెలియజేశారు. ఈ బాల రాముని రథయాత్రలో భక్తుల, ప్రముఖులు, రామభక్తులు, ప్రతి ఒక్క హైందవ ధర్మ సంఘ సభ్యులు స్వామివారికి అంగరంగ వైభవంగా స్వాగతం పలికి దర్శించుకున్నారు.

# అభివృద్ధికి అకర్షితులై పార్టీలో చేరిక: ఎమ్మెల్యే భగత్

**హాలియా, ప్రభాతవార్త. అక్టోబర్ 22:**

ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధికి అకర్షితులై బీఆర్ఎస్ పార్టీలోకి చేరుతున్నారని సాగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నోముల భగత్ అన్నారు. అదివారం అనుముల మండలం అన్నారం గ్రామంలోని పలువురు కాంగ్రెస్, బీజేపీ నాయకులు కార్యకర్తలు పార్టీలను వీడి బీఆర్ఎస్‌లో చేరగా వారికి ఎమ్మెల్యే భగత్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి అహ్వానించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పేద ప్రజల జీవితంలో వెలుగులు నింపాలనే లక్ష్యంతో సీఎం కేసీఆర్ ఏర్పాటు చేసిన అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండే మీలాంటి నాయకత్వానికి మేమందరం అండగా ఉంటామంటూ పార్టీలోకి వచ్చిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, సర్పంచ్‌లు వెంకట్‌రెడ్డి, గంగుల వెంకన్న, చెదురువెల్లి రాములు, రవీందర్‌రెడ్డి, గోనే శ్రీనివాస్‌రావు, లచ్చయ్య, ఎన్నమల్ల సత్యం, పోషం శ్రీనివాస్‌గౌడ్, ప్రతాప్‌రెడ్డి, గోదాల హను



మంతరెడ్డి, నిమ్మల భాస్కర్‌రెడ్డి, బొమ్మపాల లింగయ్య, సింగారం పెద్దమ్మ, భూపపాక వెంకయ్య, నర్సిరెడ్డి, మేక సత్తిరెడ్డి, మల్లే నర్సిరెడ్డి, మహేష్, రాయనబోయిన రామలింగయ్య, గోన సత్యనారాయణ, మాలే వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# వైభవంగా నవకన్య పూజ

**బాలికలను అమ్మవారిగా అలంకరించి ఆరాధన**

**కట్టంగూర్, అక్టోబర్ 22, ప్రభాతవార్త**

శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల పూజా కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని సుప్రసిద్ధ శ్రీ లక్ష్మీనారాయణస్వామి ఆలయంవద్ద నెలకొల్పిన అమ్మవారి విగ్రహం వద్ద గత వారం రోజులుగా పూజా కార్యక్రమాలు నేత్రపర్వంగా కొనసాగుతున్నాయి. ప్రతినిత్యం ఉదయం, సాయంత్రం వేళల్లో అమ్మవారికి అభిషేకాలు విశేష పూజలు, అన్నదాన కార్యక్రమాలు పండుగ వాతా వరణంలో జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం అమ్మ వారిని ప్రతిష్టించిన మండపంలో నవ కన్య పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయపూజారి బ్రహ్మశ్రీ రామడుగు శ్రీనివాసశర్మ ఆధ్వ ర్యంలో ఈపూజా కార్యక్రమాలను నిర్వహించారు. 10 ఏళ్లలోపు బాలికలను సాక్షాత్ అమ్మవారిగా భావించి పూజలుచేశారు. బాలికలను పసుపు, కుంకుమ, గంధంతో అలంకరించి కిరీట ధారణ చేసి జగన్మాతకు పూజలు చేసినట్లుగా భావించి ఆరాధించారు. పూజల అనంతరం నవకన్యలకు హారతులు అందించి ఆశీర్వచనాల అందుకున్నారు. నవకన్య పూజలను తిలకించే ందుకు భారీసంఖ్యలో హాజరైన భక్తులు పూజల అనంతరం నవకన్యల ఆశీర్వచనాలు, వారికి ప్రసాదాలను నివేదించేందుకు పోటీలు పడ్డారు. అనంతరం భక్తులంతా అమ్మవారికి, నవకన్యలకు ప్రణమిల్లి



అక్షింతలు వేయించుకొని ఆశీర్వచనాలు పొందారు. నవ కన్య పూజ నవరాత్రి ఉత్సవాలలో అత్యంత మహిమ నిత్యమైనదని, నవకన్యలను ఆరాధిస్తే సకల అధిష్టాలు సిద్ధిస్తాయని ఆలయపూజారి శ్రీనివాసశర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, పంచాంగకర్త రామడుగు అశ్విన్ కార్తీక్‌శర్మ, కౌలకు రోహిత్‌శర్మ, ఉత్సవ కమిటీ సభ్యులు రుద్రాభట్ల జితేందర్‌శర్మ, కోమటి భాస్కర్, చెరుకు వెంకన్న, మీలా వేణు, కాపుగంటి నరేష్, శ్రీరామ వీరేష్, కొల్లూరు శివ, చెరుకు రాము, చెరుకు బబ్బులు, బత్తిని సత్తయ్య, చెరుకు శీను, రేఖ, రెడ్డిపల్లి సైదమ్మ, లింగంపల్లి కల్పన, ఉమా, మీనాక్షితదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌లో భారీ చేరికలు

**బీబీనగర్, అక్టోబర్ 22 పభాతవార్త**



బీబీనగర్ మండలంలోని చిన్నరావుపల్లి గ్రామానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన యువకులు సింగిల్‌విండో చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచు బక్కన్న బాలమని దేవదాస్, గ్రామశాఖ అధ్యక్షులు బెజవాడ సతీష్, జిల్లా నాయకులు సోమారపు చంద్రయ్యల ఆద్వర్యంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సమక్షంలో ఆదివారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. చేరిన వారిలో గోనేటి రాజు, మద్దూరి కుమార్, గోనేటి నరేష్, మద్దూరి మహేష్, మొగిలిపాక బాలక్రిష్ణ, ధనరాజు, సోమారపు భాను, బక్కన్న పవన్ తదితరులున్నారు.

# దుర్గామాత వద్ద అన్నదానం

**బీబీనగర్, అక్టోబర్ 22 పభాతవార్త**



దేవి శరన్నవరాత్రి ఉత్స వాల్లో భాగంగా బీబీనగర్ మండల కేంద్రంలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ ప్రాంగణం లో నెలకొల్పిన దుర్గా మాతని ఆదివారం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోళి పింగల్‌రెడ్డి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పింగల్‌రెడ్డి జన్మదినం సందర్భంగా దుర్గామాత వద్ద ఏర్పాటు చేసిన అన్నదానంను ఆయన ప్రారంభించారు. వేడుకల్లో జెడ్పీటిసి గోళి ప్రణిత పింగల్‌రెడ్డి, సర్పంచు మల్లగారి భాగ్యలక్ష్మీ శ్రీనివాస్‌గుప్తా, సోమ గ్రూప్ ఆఫ్ కంపెనీ ఎండి. సోమ రమేష్, శ్రీకాంత్‌లను ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులున్నారు.

# అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే అభ్యర్థి నోముల భగత్

**హాలియా, ప్రభాతవార్త. అక్టోబర్ 22:**



దేవినవరాత్రి ఉత్సవాలలో భాగంగా హాలియాలోని బొడ్రాయి బజార్‌లో నవగణపతి యూత్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారిని సాగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నోముల భగత్ శనివారం రాత్రి దర్శించుకున్నారు. ఈసందర్భంగా అమ్మవారి వద్ద కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి మాట్లాడుతూ యువత ముందుండి అధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టడం వద్ద శాంతి వాతావరణం నెలకొంటుందని తెలిపారు. అనంతరం నవగణపతి కమిటీ నిర్వాహకులు భగత్‌ను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అదే విధంగా స్వయం భూ వెంకటేశ్వరస్వామి అలయంలో ఏర్పాటు చేసిన అమ్మవారిని బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి దర్శించుతొని ప్రత్యేక పూజాకార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్ఎన్అర్ ఫౌండేషన్ చైర్మన్ మంద నరేందర్‌రెడ్డి, నవగణపతి యూత్, ఎస్‌వీఎస్ యూత్ కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# తుల్జా భవాని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన దేవరకొండ మాజీ ఎమ్మెల్యే బాలునాయక్

**నేరేడుగుమ్మ 22 ప్రభాతవార్త**



నేరేడుగుమ్ము మండలం పెద్ద గ్రామంలో ఆదివారం తుల్జా భవాని అమ్మవారిని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ దర్శించుకోని నియోజకవర్గ ప్రజలు సుఖ శాంతులతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట పూజారి జీవన్ భకత్, మండల పార్టీ అధ్యక్షులు కృష్ణయ్య, జాలే నర్సింహారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ వెంకటయ్యగౌడ్, సీరాజ్జాన్, చందంపేట జడ్పిటిసి లచ్చిరామ్, యుగందర్‌రెడ్డి, రాంసింగ్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు హరికృష్ణ, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తుల్జా భవాని అమ్మవారిని దర్శించుకున్న దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

**నేరేడుగుమ్మ 22 ప్రభాతవార్త**



అంబ భవాని అనుగ్రహం పొందాలని దేవరకొండ శాసన సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. ఆదివారం నేరేడుగుమ్ము మండలం పెద్దమునిగల్ గ్రామంలోని అంబ భవాని దేవాలయంలో ఎమ్మెల్యే రవీంద్రకుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ఆయన అన్నారు. దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పద్మ హనుమనాయక్, జడ్పిటిసి బాలు, పిఏసిఎస్ చైర్మెన్లు బాలయ్య, ప్రవీణ్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు తిరుపతయ్య, సర్వయ్య, రాజవర్ధన్‌రెడ్డి, వెంకటయ్య, రాములు, కొండల్‌రెడ్డి, రాజు, కృష్ణ, స్థానిక సర్పంచ్ అంజయ్య, రవీందర్, నరేష్, బావోజీ, తులసిరామ్, లక్ష్మిపతి, సక్ర, వెంకటయ్య, సాయన్న, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# హోరేబు పెంతుకోస్తు ప్రార్థన మందిరంలో ఉపవాస పండుగలు

**కొండమల్లేపల్లి 22 ప్రభాతవార్త**



కొండమల్లేపల్లిలో ఈ నెల 16 నుంచి 22 వరకు ఏడు రోజుల మనోహరమైన ఉపవాస పండుగలు నిర్వహించారు. ఈ పండుగలకు పాస్టర్ సునిల్‌కుమార్ ఆధ్వర్యంలో వేలాది మంది క్రైస్తవ భక్తులు పాల్గొన్నారు. చివరి రోజు ముగింపు సభలో పాస్టర్ సునిల్‌కుమార్ మాట్లాడుతూ ప్రజలందరు సుఖంగా సంతోషంగా ఆరోగ్యకరంగా ఉండాలని ఈ దేశంలోని రాష్ట్రంలోని ప్రజలందరు శాంతియుతంగా ఉండాలని అందుకు ఏ విధంగా నడుచుకోవాలో పాస్టర్ సునిల్‌కుమార్ బోధించారు. ఈ కార్యక్రమంలో బ్రదర్ పాలరాజు, బ్రదర్ హోసన్న, బ్రదర్ బెంజిమెన్, బ్రదర్ జాషువా, బ్రదర్ మోషే, బ్రదర్ డానియల్, పాస్టర్ ఇమ్మానియేల్ తదితరులు పాల్గొన్నారు.

# కోపతాపాలుంటే గెలిపించి నిలదీయండి

## మాట ఇచ్చిన ప్రకారం మెజారిటీ ఇవ్వండి
## ఎమ్మెల్యే శంకర్‌నాయక్

*గూడూరు, అక్టోబర్ 22, ప్రభాతవార్త*

తన పట్ల ఎవరికైనా కోపతాపాలుంటే ఎన్నికల్లో తనను గెలిపించి నాలుగు గోడల మధ్య నిలదీయాలని, ఇప్పుడు మాత్రం వాటన్నింటిని పక్కన పెట్టి పార్టీ గెలుపు కోసం కలిసికట్టుగా కృషి చేయాలని మానుకోట ఎమ్మెల్యే, బిఆర్ఎస్ అభ్యర్థి బానోతు శంకర్‌నాయక్ విజ్ఞప్తి చేసారు. గూడూరులో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాను కావాలని ఎవరిని ఇబ్బంది పెట్టలేదని, తన వల్ల ఎవరు ఇబ్బంది పడ్డా, మనస్తాపం చెందిన తనను అర్థం చేసుకొని క్షమించాలని కోరారు. ఇటీవల పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉంటున్న పిఎసిఎస్ చైర్మన్ లింగారెడ్డి, జెడ్పీకోఆప్షన్ సభ్యుడు కాసిం, మాజీ జెడ్పీటీసి ధర్మారెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు లక్ష్మణ్‌రావు, ఎంపిపి, జెడ్పీటీసీలు పండగ తర్వాత అందరితో కలిసి పనిచేస్తారని, ఎవరికి ఎలాంటి అనుమానాలు అవసరం లేదని అన్నారు. గతంలో మండలం నుండి తనకు ఐదు వేల మెజారిటీ ఇస్తామని ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రతి ఒక్కరు పని చేయాలని కోరారు. ఎన్నికలప్పుడు వ్యక్తిగత విష యాలు ముఖ్యం కాదని, పార్టీ గెలుపు ప్రధాన మన్న విషయం ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని అన్నారు. నియోజకవర్గంలోని



పార్టీ సీనియర్ల సలహాలు సూచనల మేరకే తాను ఈ ఎన్నికల్లో ముందుకు సాగుతానని, ఆ లక్ష్యంతోనే పార్టీలో సీనియర్లుగా ఉన్న మర్రి రంగారావు, పర్కాల శ్రీనివాసరెడ్డి, బీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి, మార్నేని వెంకన్న తదితరులను వారి వారి మండలాలకు ఇంచార్జిలుగా ఉంచడం జరుగుతున్నదన్నారు. ఏ గ్రామ నాయకులు ఆ గ్రామంలోనే ముఖ్యమని వారి నేతృత్వంలోనే పార్టీ ప్రచారం నిర్వహించి ప్రతి గ్రామం నుండి బిఆర్ఎస్‌కు మెజారిటీ ఇవ్వాలని కోరారు. పార్టీ శ్రేణుల్లో ఒక కుటుంబ సభ్యులుగా మాత్రమే తన భార్యా పిల్లలు ఎన్నికల తంతులో మండలాల్లో తిరుగుతున్నారు తప్ప ఎవరి మీద పెత్తనం చేయడానికి కాదన్న విషయాన్ని గమనించాలని ఆయన విజ్ఞప్తి చేసారు. పండుగలు, బహిరంగ సభలు పోను పోలింగ్‌కు 35 రోజులు మాత్రమే గడువు ఉంటుందని, దీని ప్రకారం తాను ప్రతి మండలానికి ఎన్నికల ప్రచారం కొరకు ఐదు రోజుల చొప్పున మాత్రమే కెటాయించే వీలు కలుగుతున్నదన్నారు. మానుకోటలో సిఎం బహిరంగ సభ తెల్లవారి నుండి మండలంలోని అన్ని గ్రామాల్లో ఎన్నికల ప్రచారం ప్రారంభించి బిఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోను గడపగడపకు తీసుకువెళ్లే విధంగా బూత్ లెవల్ కమిటీలు కృషి చేయాలన్నారు. పార్టీ రాష్ట్ర నాయకుడు బీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీలో ఎలాంటి గ్రూపు తగాదాలు లేవని, కొన్ని సమస్యల నేపథ్యంలో కొందరు నాయకులు కార్యక్రమాలకు రాలేకపోతున్నారని అన్నారు. ఎమ్మెల్యేతో పాటు ఇద్దరు మంత్రులు కూడా వారితో మాట్లాడు తున్నారని, మూడోసారి కూడా శంకర్‌నాయక్‌ను గెలిపించు కోవడానికి ఏకతాటిపై నిలిచి పని చేయాలని కోరారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చి నియోజక వర్గంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే ఉంటే గోస పడక తప్ప దన్న విషయం పార్టీ శ్రేణులు గుర్తించా లని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో వరసగా ఎన్నికలు రాబోతు న్నాయని, దీనిని దృష్టిలో ఉంచుకొని పని చేయాలని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో పార్టీ మండల అధ్యక్ష, కార్య దర్శులు వేం వెంకటకృష్ణారెడ్డి, నూకల సురేందర్, సంపత్‌రావు, ఆరె వీరన్న, నర్సింహనాయక్, రహీం, వెంకన్నలతో పాటు పలువురు ఆ పార్టీ నాయ కులు పాల్గొన్నారు.

# గంగమ్మ ఒడికి చేరిన గౌరమ్మ

## -ముగిసిన బతుకమ్మ పండుగ

*నర్సంపేట, అక్టోబర్ 22, ప్రభాతవార్త*

తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టే బతుకమ్మ వేడుకలను నర్సంపేట డివిజన్ వ్యాప్తంగా సంబురంగా జరుపుకున్నారు. ప్రతి రోజు తీరొక్క పూజలతో ఆటపాటలతో జరుపు కున్నారు. చివరి రోజైన ఆదివారం పెద్ద బతుకమ్మను ఎంతో సంబురంగా నిర్వహించు కున్నారు. ఆయా గ్రామాల్లో మహిళలు బతు కమ్మలు పేర్చి గ్రామ శివారులో ఉన్న ప్రాంతాల్లో ఆటపాటలతో జరుపుకొని అనంతరం ఆయా





గ్రామాల్లో ఉన్న చెరువుల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. ఇందులో భాగంగా పట్టణంలోని అంగడి మైదానంలో బతుకమ్మ పండుగను ఎంతో ఘనంగా నిర్వహించుకున్నారు.

**నల్లబెల్లిలో....**

తెలంగాణ ప్రజల ఆరాధ్య పండుగ అయిన బతుకమ్మ పండుగ ఆదివారంతో అంగరంగ వైభవంగా ముగిసింది. మండలంలోని అన్ని గ్రామాల్లో ఉదయం నుండే తీరొక్క పూలను సేకరించి వాటిని బతుకమ్మగా పేర్చి భక్తి శ్రద్ధలతో సద్దుల బతుకమ్మగా పూజలు నిర్వహించారు. సాయంత్రం తెలంగాణ సంస్కృతిలో భాగంగా మహిళలు సమీప చెరువులో నిమజ్జనం చేశారు. ముందుగా బతుకమ్మలను సమీప చెరువు వద్ద ఒక్కటిగా చేసి కోలాటాలు, డప్పు చప్పుళ్ల మధ్య తెలంగాణ సంస్కృతి ఉట్టిపడే విధంగా మహిళలు పాటలుపాడారు. మొత్తానికి గత తొమ్మిది రోజులుగా జరిగిన బతుకమ్మ సంబురాలు ఆదివారంతో ముగిసాయి. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో మండలంలోని అన్ని గ్రామాలు కోలాహలంగా కనిపించాయి.

**ఖానాపురంలో....**

తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు అద్దంపట్టే సద్దుల బతుకమ్మ సంబరాలు ఖానాపురం మండలంలో అంబరాన్ని అంటాయి. ఆయా గ్రామాల్లోని మహిళలు తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మకు గౌరమ్మ పూజలు సమర్పించిన అనంతరం పిల్లాపాపలతో బతుకమ్మ క్రీడా మైదానాలకు చేరుకొని బతుకమ్మ ఆటపాటలతో సందడి చేశారు. ఈ వేడుకలను గాను ఆయా గ్రామాల సర్పంచ్‌లు ప్రత్యేక ఏర్పాట్లను చేశారు. ఈ వేడుకల్లో మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్‌లు పాల్గొన్నారు.

**నెక్కొండలో....**

మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో సద్దుల బతుకమ్మ సంబరాలను అంగరంగ వైభవంగా ఆయా గ్రామాల మహిళలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. గౌరమ్మకు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం మహిళలు ప్రత్యేక అలంకరణలతో బతుకమ్మ ఆటస్థలాలకు చేరుకొని ఆటపాటలతో హోరెత్తించారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆయా గ్రామాల పాలకవర్గం పూర్తి ఏర్పాట్లు చేశారు.

**దుగ్గొండిలో....**

మండలంలోని వివిధ గ్రామాల్లో బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఆయా గ్రామాల ప్రజలు బతుకమ్మ పండుగ, దసరా ఉత్సవాలకు ప్రత్యేకంగా ఏర్పాటు, ముస్తాబు చేసిన మైదానాల్లో మహిళలు నూతన





వస్త్రాలను ధరించి అందంగా పేర్చిన బతుకమ్మను ప్రత్యేక పూజలు నిర్వహించి ఆట పాటలు పాడుతూ సందడి చేశారు. అనంతరం ఆయా చెరువుల్లో నిమజ్జనం చేశారు.

## బాధిత కుటుంబాన్ని ఓదార్చిన ఎమ్మెల్యే

*కురవి, అక్టోబర్22, ప్రభాతవార్త*

మండలంలోని హరిదాస్‌తండాలో ఇటీవల ధరావత్ బాలమ్మ మృతి చెందగా ఆదివారం



ఎమ్మెల్యేఆమె కుటుంబాన్ని పరామర్శించారు. అదైర్య పడొద్దని బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని వారికిభరోసా కల్పించారు. ఎమ్మెల్యే వెంట మండలపార్టీ అధ్యక్షుడు తోటలాలయ్య, గుగులోత్ వినాయక్, రాముnాయక్, బాదావత్ రాజునాయక్ తదితరులు ఉన్నారు.

## సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు
# తెలిపిన గండ్ర దంపతులు

*భూపాలపల్లి, అక్టోబర్22, ప్రభాతవార్త*



భూపాలపల్లి క్యాంప్ కార్యాలయంలో ప్రతి ఏటా మాదిరిగా ఈ రోజు దుర్గాదేవి శరన్నవరాత్రోత్సవాలను పురస్కరించుకొని అమ్మవారికి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి, బిఆర్ఎస్ జిల్లా అద్యక్షురాలు గండ్ర జ్యోతి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సద్దుల బతుకమ్మ, దసరా పండుగలను భూపాలపల్లి జిల్లా ప్రజలు అత్యంత వైభవంగా జరుపుకోవాలని, అమ్మవారికి కృపకు పాత్రులు కావాలని కోరారు. గండ్ర దంపతులు సద్దుల బతుకమ్మ, దసరా పండుగను పురస్కరించుకొని భూపాలపల్లి జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా కొమురంభీం
# జయంతి వేడుకలు

*మహబూబాబాద్, అక్టోబర్22, ప్రభాతవార్త*

ఆదివాసి పోరాట యెధుడు కొమురంభీం122వ జయంతి వేడుకలను కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించారు. స్థానిక ఎటిగడ్డతండాలో



ఉన్న కొమురంభీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా కాంగ్రెస్‌పార్టీ ఎస్టిసెల్ జిల్లా అధ్యక్షుడుబోడ రవికుమార్ మాట్లాడుతూ.. ఎక్కడైతే నియంతృత్వం ఉంటుందో అక్కడే నిజమైన నాయకత్వంపురుడుపోసుకుంటుందన్నారు. జల్.. జంగిల్.. జమీన్ నినాదంతో దండుకట్టి పోరుబాట సాగించినవిప్లవ వీరుడు కొమురంభీం అన్నారు. ఏనాటికైనా చచ్చుదే అని బ్రతుకు కంటే చావే గొప్పదంటూ తోటివారిలో ఉద్యమస్ఫూర్తిని రగిల్చి బ్రిటిష్‌వారిపై ఎదురు తిరిగాడన్నారు. జోడేఘాట్ కేంద్రంగాకొంత సైన్యాన్ని ఏర్పాటు చేసుకొని నిజాం పాలకులపై గెరిల్లా పోరాటాలు చేశాడన్నారు. ఆదివాసిలహక్కుల కోసం పోరాటం చేసి ప్రాణాలు అర్పించాడని కొమురంభీం ఆశయాల సాధనకై నేటి యువత ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఎలక్షన్ విధులతో
# నిధులకు ఇబ్బందు(లా)లు..!

మొదటి పేజీ తరువాయి :

ఈఈ కార్యాలయంలో సంబందిత బిల్లులు ఇవ్వడానికి కనీసం టోకెన్ వేసె వారు లేకపోవడంతో పనులుచేశాం బిల్లులు ఏలా వస్తాయి... అప్పులోనికి ఏమి జవాబు చెప్పాలి..ఎలక్షన్‌లు అయ్యి పోయ్యే దెప్పుడు బిల్లులు వచ్చేదెప్పుడు అని బిల్లులకోసం ఎదురు చూస్తున్న కాంట్రాక్టర్లు, సర్పంచ్‌లు,ఎంపిటీసిలు తలలు పట్టుకుంటున్నారు. ఎవ్వరికి మాగోడు చెప్పుకోవాలని మదనపడ్తున్నట్లు పలువురు కాంట్రాక్టర్లు, సర్పంచ్‌లు,ఎంపిటీసిలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వివరాల్లోకి వెళితే... జిల్లాలోని బయ్యారం, గూడురు, నెల్లికుదురు, గార్ల, కేసముద్రం, తొర్రూరు,కొరివి సంబందించిన మండలాలకు తెలంగాణ ముఖ్య మంత్రి కేసిఅర్ ఎస్‌డిఎఫ్ నిధుల రూ.10లక్షలు అభివృద్ధి పనుల కోసం నిధులు ఇవ్వడంతో అయా మండలాల్లోని సర్పంచ్‌లు,ఎంపిటీసిలు అభివృద్ధి పనులు చేశారు,కానీ బిల్లుల కోసం తిరుగుతున్న క్రమంలో ఎన్నికలు రావడంతో జిల్లా కలెక్టర్ ఈఈ కార్యాలయంలో బిల్లులు చేసె అధికారులకు ఎన్నికల విదుల్లో ఇతరచోట్ల విధులకు ఆదేశాలు ఇవ్వడంతో ఈఈ అఫీసులో బిల్లుల ఇచ్చేవారు లేక ఇబ్బందులు పడ్తున్నామని పలువురు సర్పంచ్‌లు,ఎంపిటీసిలు ఇబ్బందులకు గురైతున్నామని ఆవేదన చెందుతున్నారు.జిల్లా కలెక్టర్ స్పందించి ముఖ్యమంత్రి ఇచ్చిన నిదులనుండి పనులు చేసిన మాకు బిల్లులు చెల్లించి,ఇబ్బందులను తొలగించాలని కోరుతున్నారు.

# కన్నుల పండుగ బతుకమ్మ వేడుకలు





మండల కేంద్రంలోని లక్ష్మీనర్సింహ స్వామి గుట్ట దగ్గర మిరుమిట్లు గొలిపిన విద్యుత్ కాంతులు

- తీరొక్క పూలతో బతుకమ్మలు
- కోలాటాలు, డీజేలతో మార్మోగిన మండలం
- వేడుకల్లో పాల్గొన్న ఎంపిపి పడగల మానస, మండల ప్రజా ప్రతినిధులు

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త:

తంగళ్ళపల్లి మండల వ్యాప్తంగా సద్దుల బతుకమ్మ వేడుకలను మండల ప్రజలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలతో వీధులు పూలవనంగా మారాయి. మహిళలు, చిన్నారులు, యువతులు, కొత్త బట్టలు ధరించి బతుకమ్మల చుట్టూ తిరుగుతూ బతుకమ్మ ఆటలు ఆడారు. తంగేడు, గునుగు, బంతిపూలు, పట్టు కుచ్చులు వివిధ రకాల పూలతో పేర్చిన బతుకమ్మలలో గౌరమ్మను ఉంచి తమ భక్తిని చాటారు. పూల పండుగ వేడుకల్లో మండల ప్రజలు ప్రజా ప్రతినిధులు, మహిళలు, యువతులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం బతుకమ్మలను స్థానిక బతుకమ్మ తెప్పలు, చెరువులు, కుంటలలో భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు. అనంతరం తమ వెంట తెచ్చుకున్న పిండి వంటలను ఒకరికొకరు ఇచ్చుకొని వాయినాలు చేసుకున్నారు. ఈ బతుకమ్మ వేడుకల్లో మండల ప్రజలు, నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

- బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఎంపిపి పడగల మానస

సద్దుల బతుకమ్మ వేడుకల కోసం తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని లక్ష్మీనర్సింహ స్వామి గుట్ట దగ్గర గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో బతుకమ్మ ఏర్పాటు చేసిన విద్యుత్ కాంతులు మిరుమిట్లు గొలిపాయి. బతుకమ్మ ఆడే ప్రాంతంలో హైమాస్ట్ లైట్లతో లైటింగ్, డీజేలను సీరియర్ బల్బులను ఏర్పాటు చేశారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేడుకల్లో ఎంపిపి పడగల మానస పాల్గొని బతుకమ్మ ఆడే ప్రాంతంలో హైమాస్ట్ లైట్లతో లైటింగ్, డీజేలను సీరియల్ బల్బులను ఏర్పాటు చేశారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేడుకల్లో ఎంపిపి పడగల మానస పాల్గొని బతుకమ్మ ఆటలు ఆడారు. ఇక్కడ స్థానిక సర్పంచ్ అనిత, ఉప సర్పంచ్ పెద్దూరు తిరుపతి, ఎంపిటిసి కోడి అంతయ్య, వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

**ప్రత్యేకంగా పోలీసు బందోబస్తు ...** మండలంలో జరిగే సద్దుల బతుకమ్మ వేడుకలకు పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. బతుకమ్మ ఆడుకునే ప్రాంతానికి వాహనాలు రాకుండా బారికేడ్లను ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గస్తీ తిరిగారు.

# మీ బిడ్డగా నాకు ఒక్క అవకాశం ఇవ్వండి

- వేములవాడ నియోజక వర్గ కాంగ్రెస్ అభ్యర్థి ఆది శ్రీనివాస్

వేములవాడ, ప్రభాతవార్త.

మీ బిడ్డగా నాకు అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్క అవకాశం ఇవ్వాలంటూ వేములవాడ నియోజక వర్గ కాంగ్రెస్ అభ్యర్థి ఆది శ్రీనివాస్ ప్రజలను కోరారు. వేములవాడ పట్టణం తిప్పాపురం రెడ్డి కాలనీ చర్చి దగ్గర ఎన్నికల ప్రచారాన్ని ఆయన ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను నాలుగు సార్లు ఓడిన ప్రజల మధ్యలో ప్రజా సమస్యలు పరిష్కరించడం జరిగిందని, ఒక్కసారి ప్రజలు ఆలోచించాలని, అధికార పార్టీ నుంచి పోటీ చేసే అభ్యర్థిది ఈ ప్రాంతానికి కానీ, ఇక్కడి ప్రజలతో ఎలాంటి సంబంధం లేని వ్యక్తని, ఆయన ఇక్కడ నుంచి ఈ రోజు పోటీ చేస్తున్నాడని అన్నారు. అందుకు తగిన రీతిలో మీరు ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్పొరేట్ వక్తులు ఈ రోజు వేములవాడలో పోటీ చేయాలని వస్తున్నారే తప్ప వారికి ఇక్కడి ప్రజలు కరోనా కష్ట కాలంలో ఉన్నప్పుడు వారికి ప్రజలు గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. మీ బిడ్డగా తనకు ఒక



అవకాశం ఇచ్చి వేములవాడ నియోజక వర్గ ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించాలని కోరారు. వారి వెంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, నాయకులు కూరగాయల కొమురయ్య, కనికరపు రాకేష్, లింగంపల్లి కిరణ్, ఎన్నారెడ్డి, బైరగోని చిరంజీవి, సూగురి సుధాకర్, గుర్రం తిరుపతి తదితరులున్నారు.

## ముగిసిన కబడ్డీ పోటీలు

గరిడేపల్లి, అక్టోబర్ 22 ప్రభాతవార్త

మండలంలోని పొనుగోడు గ్రామంలో మూడు రోజులుగా జరుగుతున్న కబడ్డీ పోటీలు ఆదివారం ముగిసాయి. పొనుగోడులోని ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామస్థాయి కబడ్డీ పోటీలు రసవత్తరంగా జరిగాయి. ఈపోటీలలో ప్రథమ బహుమతిని బంతిపువ్వ మెమోరియల్, ద్వితీయ బహుమతి జాన్‌సైదులు మె మోరియల్ గెలుచుకున్నాయి. ప్రదమ బహుమతిని జాన్ సైదులు జ్ఞాపకార్ధం ఆయన మిత్రులు అందించగా, ద్వితియ బహుమతిని మేళ్లచెర్వు శ్రీనివాస్ జ్ఞాపకార్ధం వారి మిత్రులు అందచేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచు జోగు సరోజనిపిచ్చిరెడ్డి, క్రీడాకారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## అనుమతులు లేకుండా బాణాసంచాలు విక్రయిస్తే చర్యలు

-అంగడిపేటలో నాలుగు దుకాణాలు సీజ్

-గుడిపల్లి ఎస్ఐ ఎ.రంజిత్‌రెడ్డి

పెద్దఅడిశర్లపల్లి,అక్టోంబర్22,ప్రభాతవార్త:



అనుమతులు లేకుండా మండలంలో దసరా బాణాసంచాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని గుడిపల్లి ఎస్ఐ ఎ.రంజిత్‌రెడ్డి అన్నారు,ఆదివారం నాడు మండలంలోని కోదాడ-జడ్చర్ల ప్రధాన రహదారిపైన అంగడిపేట-ఎక్స్ రోడ్డు వద్ద గుడిపల్లి పోలీసులు దాడులు నిర్వహించి నాలుగు దుకాణాలను సీజ్ చేశారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో దుకాణాల యాజమానులు బాణాసంచాల అనుమతులు లేకుండా దసరా బాణాసంచాల విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు,విలువైన బాణాసంచాలను స్వాదీనం చేసుకొని దుకాణాలను సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు.మండలంలోని ప్రజలు దసరా వేడుకలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని ఆయన కోరారు.

## బిఆర్ఎస్‌లో భారీగా చేరికలు

నార్కట్‌పల్లి, అక్టోబర్ 22 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై, మూడోసారి ఆయన ముఖ్యమంత్రిగా మరిన్ని సంక్షేమపథకాలతో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు చేయూతనందించడానికే ఆయనకు మద్దతుగా బిఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు జరుగుతున్నాయని, ఎంతమంది వచ్చినా అందరినీ తమ కుటుంబ సభ్యులుగా అక్కున చేర్చుకుంటుంది బిఆర్ఎస్ పార్టీ అని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు.ఆదివారం మండలంలోని బాజకుంట గ్రామానికి చెందిన 50 మంది యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎ.పి.లింగోటం గ్రామానికి చెందిన 100 మంది యువకులు ఆయన సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు.అందరికీ పార్టీ పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు.ఇంటింటికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను చేరవేస్తూ పార్టీ గెలుపుకు కృషి చేయాలని ఆయన అన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నూతన అద్యక్షునిగా మోటె మారయ్య

రామన్నపేట, అక్టోబరు22 ప్రభాతవార్త



మండలంలోని కొమ్మాయిగూడెం కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అద్యక్షునిగా మోటె మారయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం పార్టీ నూతన కమిటీని ఎన్నుకోగా ఉపాద్యకులుగా బాలగోని కృష్ణగౌడ్, ప్రధాన కార్యదర్శిగా బండ సంతోష్‌రెడ్డి, సహాయ కార్యదర్శిగా కొండగడప శంకరయ్య, కోశాధికారిగా కోణాల మధులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అద్యక్షుడు మారయ్య మాట్లాడుతూ జరగబోవు సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రామశాఖ కమిటి సభ్యులు, పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## పొనుగోడులో మహా అన్నదానం

గరిడేపల్లి అక్టోబర్ 22 ప్రభాతవార్త



పొనుగోడులో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మహాఅన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని గ్రామ సర్పంచు జోగు సరోజనిపిచ్చిరెడ్డి ప్రారంభించారు. నవరాత్రుల సందర్భంగా ప్రతినిత్యం భవానిమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీనిలో భాగంగా గ్రామంలో మహాఅన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మండలంలోనే అతి పెద్ద గ్రామమైన పొనుగోడులో ఆద్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. స్థానిక వేణుగోపాలస్వామి ఆలయం ఆవరణలో భవానిమాత కమిటి ఆధ్వర్యంలో ఈ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో భవానిమాత భక్తులు, అయ్యప్పస్వామి భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశం

<u>*గుర్రంపోడ్, అక్టోబర్ 22, ప్రభాతవార్త:*</u>

గుర్రంపోడ్ మండల కేంద్రంలో ఆదివారం బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలతో సమావేశమైన ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ సమావేశంలోని భాగాంగా ఎమ్మెల్యే నోముల భగత్ ఈ విధంగా మాటా ్లడారు. వచ్చేఎన్నికలలో విజయమే లక్ష్యంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలి. మండలంలో ఉన్న అన్ని బూత్‌లలో ఎన్నికల కోసం నూతనంగా బూత్ కమిటీలు ఏర్పాటు చేయాలి. 100 ఓట్లకు ఒకరు చొప్పున బూత్ కమిటీని నియమించాలన్నారు. బూత్ కమిటి సభ్యులు గ్రామంలో ఉన్న పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రతి ఇంటికి వెళ్ళి ప్రభుత్వ సక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించడంతో పాటు బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల మెనిఫెస్టోను ప్రజలకు వివరించాలన్నారు. గ్రామాల్లో ప్రభుత్వ లబ్దిపొందని ఇల్లులేదు. ఎన్నికల వేళ బిఆర్ఎస్ పార్టీ నాయకులను ప్రలోభాలకు గురి చేసేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు విశ్వ ప్రయత్నం చేస్తున్నారు.



మండలంలోని ఉన్న అన్ని గ్రామ పంచాయతీల అభ్యున్నతి కోసం ఒక్కొక్క గ్రామ పంచాయితీకి 30 నుండి 70 లక్షల మేర అభివృద్ధి పనులు చేపట్టడం జరిగింది. కాంగ్రెస్ హయాంలో 40ఏళ్ళలో ఎంత అబివృద్ధి జరిగిందో నేను ఎమ్మెల్యేగా ఎన్నికైన రెండున్నర ఏండ్లలో అంతకంటే ఎక్కువనే అభివృద్ధి జరిగింది. నాగార్జునసాగర్ నియోజకవర్గానికి జానారెడ్డి చేసింది ఏమీ లేదు ఆయన కొడుకు చేయబోయేది కూడా ఏమీ లేదన్నారు. అయ్యకు ఆలోచన లేదు కొడుకుకు అనుభవం లేదు. ఎన్నికల వేళ పార్టీ మారిన బిఆర్ఎస్ నాయకులు ఆత్మ పరిశీలన చేసుకోవాలి. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఫోరం జిల్లా అధ్యక్షులు మంచికంటి వెంకటేశ్వర్లు, మండల పార్టీ అధ్యక్షులు గజ్జల చెన్నారెడ్డి, ప్రధాన కార్యదర్శి రామగిరి చంద్రశేఖర్‌రావు, ఉపాధ్యక్షులు వెలుగు రవి,వైస్ ఎంపిపి వజ్జధనుంజయ, అధికార ప్రతినిధి, సింగం ప్రవీణ్ కుమార్, ప్రచార కార్యదర్శి నల్లబెట్టి పరుషోత్తం, ఎంపిటిసి ఫోరం అధ్యక్షులు దోటి చంద్రమౌళి, మాజీ ఎంపిపి సామల బొజ్జయ్య, మాజీ వైస్ ఎంపిపిపూల సత్యనారాయణ, సర్పంచులు, ఎంపిటిసిలు, మాజీ ప్రజా ప్రతినిధులు,మండల నాయకులు అన్ని అనుబంధ సంఘాల నాయకులు, అన్ని గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు, అభిమానులు, ఉద్యమకారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చిరుమర్తిని అధిక మెజార్టీతో గెలిపించాలి

### కట్టంగూర్ జడ్పీటిసి తరాల బలరామ్

<u>*కట్టంగూర్, అక్టోబర్ 22 ప్రభాతవార్త*</u>

నకిరేకల్ నియజకవర్గ ఎమ్మెల్యే, బిఆర్ఎస్‌పార్టీ అభ్యర్ధి చిరుమర్తి లింగయ్య ను వచ్చే సార వ్రత్రిక ఎన్నికల్లో అధిక మెజార్టీతో గెలిపించాలని జడ్పీటిసి తరాల బలరామ్ పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని ముత్యా లమ్మగూడెంలో జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు.ఈసందర్భంగా జడ్పీటిసి బలరామ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే చిరుమర్తి గెలుపుకోసం ప్రతి కార్యకర్త ఒక సైనికుని వలె పని చేయాలని, బిఆర్ఎస్‌పార్టీ మేనిఫోస్టోను గ్రామంలోని ప్రతి గడపగడపకు తీసుకువెళ్లి ఎమ్మెల్యే చిరుమర్తిని మూడోసారి గెలిపించాలన్నారు. నకిరేకల్ గడ్డపై గులాబీ జెండాను ఎగురవేయడమే లక్ష్యంగా కార్యకర్తలు అహర్నిశలు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షులు ఊట్కూరి ఏడుకొండలు, దుగినవెల్లి ఎంపిటిసి మల్లెబోయిన శ్రీలతకృష్ణ, పిఏసిఎస్ డైరెక్టర్ కట్టా జానకిరెడ్డి, మాజీ సర్పంచులు అమరోజు నర్సింహ, గాదనబోయిన యాదయ్య, మల్లెబోయిన శ్రీను, పులకరం లింగస్వామి,



నాయకులు పటేల్ వెంకట్‌రెడ్డి,గ్రామశాఖ అధ్యక్షులు కారింగ్ లింగస్వామి, డెంకెన శంకర్, వార్డ్‌మెంబర్ మన్నెం సైదమ్మ అంజయ్య, మల్లబోయిన అంజయ్య, యాదమ్మ, మల్లెబోయిన వెంకన్న, గాదనబోయిన నరసింహ, పులకరం నారాయణ, పులకరం అంజయ్య,తరాల సత్తయ్య, కడింగ్ వెంకన్న, కడింగ్ రమేష్, మన్నెం బిక్షం గదాన బోయిన శంకర్, గాదనబోయిన వెంకటరమణ,ఏనుగుల శంకర్, జయంత్, ప్రవీణ్, ఆనందు ప్రకాష్,పులకరం కొండలు,తరాల సుదర్శన్, కాడింగ్ రవి,తరాల అభిమన్య,తరాల శివ, రాంబాబు పాల్గొన్నారు.

## దైవభక్తితో మానసిక ప్రశాంతత ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

<u>*కట్టంగూర్, అక్టోబర్ 22 ప్రభాతవార్త*</u>



దైవ భక్తితో మానసిక ప్రశాంతత చేకూరుతుందని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని చెర్వుఅన్నారంలో దేవిశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జరిగిన పూజా కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలను నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దైవ భక్తిని కలిగివుండాలన్నారు. ఈ కార్యక్రమంలో చెర్వుఅన్నారం సర్పంచి నంద్యాల చైతన్యనర్సి రెడ్డి,ఉపసర్పంచి పొడిచేటి సునీతరాంబాబు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎడ్ల చిన్నరాములు, గద్దపాటి దుర్గయ్య, దాసరి శంకర్, మాజీ సర్పంచి రెడ్డిమల్ల బిక్షం, తీగల కృష్ణ, కక్కిరేణి నవీణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## బిఆరెస్ పార్టీలో భారీగా చేరికలు

<u>*రామన్నపేట, అక్టోబరు22 ప్రభాతవార్త*</u>

కాంగ్రేస్ పార్టీ నుండి బిఆరెస్‌లోకి భారీగా చేరికలు చోటుచేసుకున్నాయి. జిల్లా కాంగ్రేస్ పార్టీ మాజీ కార్యదర్శి, మాజీ ఎం.పి.టీ.సి సాల్వేరు అశోక్‌తో పాటు 300మంది వరకు ఆదివారం ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బిఆరెస్ పార్టీలో చేరారు. అశోక్‌తో పాటు బట్టె కృష్ణమూర్తి, గోదాసు ప్రవీణ్, పెండెం వేణు, పోత్కాని అశోక్, బర్ల సాయి, కొండ నవీన్, కడగంచి ఐలయ్య, ఉప్పల బచ్చయ్య, ఉప్పల సత్తయ్యలు తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ బిఆరెస్ ప్రభుత్వం రాష్ట్రంలో మూడోసారి అధికారలోకి రావడం ఖాయమని, స్దానికంగా ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గెలుపుకోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆరెస్ మండల అద్యక్షులు మందడి ఉదయ్‌రెడ్డి, పట్టణ అద్యక్షులు పోతరాజు సాయికుమార్, ఎం.పి.టీ.సి గొరిగె నర్సింహ, మల్లేశం, బొడ్డు అల్లయ్య, జాని తదితరులు పాల్గొన్నారు.






## ఆయుధ పూజలో పాల్గొన్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మానందరెడ్డి

<u>*నాగార్జునసాగర్, అక్టోబర్ 22, ప్రభాతవార్త:*</u>



పైలాన్ కాలనీలో మున్సిపల్ సిబ్బంది నిర్వహించిన ఆయుధ పూజ కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కర్ణబ్రహ్మానందరెడ్డి ఈ సందర్భంగా ఆయన దుర్గాదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడుతూ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నా నన్నారు. నందికొండ పట్టణ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్య క్రమంలో మున్సిపల్ సిబ్బంది దుర్గ, జానీ, శివ పాల్గొన్నారు.

## కేతేపల్లిలో ఘనంగా సద్దల బతుకమ్మ

### వాహనం పై తీసుకువస్తున్న బతుకమ్మ

### మండలంలో అన్ని గ్రామాలలో ఘనంగా సద్దల బతుకమ్మ


<u>*కేతేపల్లి, అక్టోబర్ 22, ప్రభాతవార్త:*</u>




తెలంగాణలో ఆడపడుచుల పండుగ అయిన బతుకమ్మ పండుగను కేతేపల్లి మండలంలో అన్ని గ్రామాల మహిళలు ఘనంగా నిర్వహించు కున్నారు. సుదూర ప్రాంతాల నుంచి తమ గ్రామానికి విచ్చేసిన అడపడుచు లందరూ బతుకమ్మను ఎత్తుకొని డప్పుచప్పుల్లతో ఊరేగింపుగా వెళ్ళి చెరువు సమీప ప్రాంతంలో బతుకమ్మ పండుగను నిర్వహించుకున్నారు. బతుకమ్మ కు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆటపాటలతో బతుకమ్మ పండుగను నిర్వహించుకొని సమీప చెరువులో బతుకమ్మను నిమర్జనం చేశారు.

## సాగర్ కాంగ్రేస్ కార్యకర్తలు ఇంటింటి ప్రచారం

<u>*నాగార్జునసాగర్, అక్టోబర్ 22, ప్రభాతవార్త:*</u>



నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ ఆదివారం కాంగ్రెస్ కార్యకర్తలు పైల్న్ గాంధీ బజార్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అందులో భాగంగా పార్టీ అమలు చేయనున్న ఆరు పథకాలపై ప్రచారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నరసింహారావు, ఉంగరాల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**చిట్యాల, అక్టోబర్ 22, ప్రభాతవార్త:** చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని శివనేనిగూడెం గ్రామానికి చెందిన 100 మంది బిఆర్ఎస్ పార్టీ నాయకులు నకిరేకల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో దాదె ఉపేందర్, నాగిళ్ళ సుఖేందర్, గొండ్రా లింగారెడ్డి, బొబ్బల సునీల్‌రెడ్డి, పాటి సత్తిరెడ్డి, నాగిల్ల నరేష్, మేడి మహేష్, దేశగని గోపి, నాగిల్ల రాంబాబు, మదగోని కృష్ణ, కొండకింది వేణుగోపాల్, రుద్రారపు లింగస్వామి, దేవరకొండ సాయికిరణ్ తదితరులు ఉన్నారు.

# ఉత్సాహంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

## ఆటపాటలతో గౌరమ్మను సాగనంపిన మహిళలు

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 22 ప్రభాతవార్త*



తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగను మండల మంతటా ఘనంగా నిర్వహించుకున్నారు.పూలనే దేవతగా భావించి గౌరమ్మగా కొలిచే బతుకమ్మ ఉత్సవాలలో భాగంగా గత తొమ్మిది రోజులుగా పలుపలు విధాలుగా పూజలందుకుంటున్న బతుకమ్మను ఆదివారం సద్దుల బతుకమ్మగా కొలిచి గౌరమ్మకు ప్రత్యేక పూజలు చేశారు మహిళలు.తీరొక్కపూలతో తీరుగా తీర్చిన బతుకమ్మలను ఒకే చోట చేర్చి మన సాంద్రాయ పాటలతో బతుకమ్మ ఆటలతో కోటాటాలతో ఉత్సాహంగా అమ్మవారిని కొలుచుకున్నారు.మండల కేంద్రంలోని వాసవీ భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని కొలిచారు.పట్టణ ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మహిషాసుర మర్ధినీ దేవి అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పూల పండు గ బతుకమ్మను ఆటపాటలతో కొలిచారు.పట్టణ కేంద్రంలోని కనదుర్గా కాలనీలో ఏర్పాటు చేసిన దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారి మంటపం ముందు మహిళలు అధిక సంఖ్యలో చేరి సద్దుల బతుకమ్మ వేడుకలను జరుపుకున్నారు.శ్రీశ్రీ వేణుగోపాలస్వామి దేవాలయం ఆవరణలో కూడా సద్దుల బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. అమ్మనబోలు రోడ్డువద్ద చిన్నతుమ్మలగూడెం ఎంపిటిసి ఉండ్ర భాగ్యమ్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బతుకమ్మ ఉత్సవాలలో అందమైన పూలతో ఎత్తైన బతకమ్మను పేర్చి,ఏర్పాటు చేసిన బతుకమ్మలకు ప్రత్యేక పూజలు నిర్వహించి మండల ఆడపచులకు బతుకమ్మ శుభాకాంక్షలు అదే విధంగా దసరా పండుగ శుభాకాంక్షలను తెలిపారు.కార్యక్రమాలలో ఆయా ఉత్సవ కమిటి సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధిక సంఖ్యలో మహిళలు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.చిన్నాపెద్దా అంతా ఉత్సాహంగా పాల్గొన్నారు. పోయిరా బతుకమ్మ పోయిరా అంటూ గౌరమ్మను సాగనంపారు.

# ఆడపడుచులు ఆదరించండి....మళ్లీ సేవ చేసుకుంటా - చిరుమర్తి

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 22 ప్రభాతవార్త*



మండలంలోని ప్రతి మారుమూల పల్లెలో కూడా ఆడపడుచులకు కాలికి మట్టి అ ంటకుండా చూడాలనే సిసి రోడ్డు వేయించి వారికి కానుకగా ఇచ్చాను, వచ్చే ఎన్నికల్లో ఆదరించండి మరిన్ని సేవలు చేసుకుంటానని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు.ఆదివారం ఇంటింటికి ప్రచారంలో భాగంగా మండలకేంద్రంలోని 1,2,3,4,5 వార్డులలో పర్యటించి అందరినీ ఆప్యాయంగా పలకరించుకుంటూ బిఆర్ఎస్‌కు మద్దతివ్వమని కోరారు.అన్నా అంటూ ఎవ్వరూ ఎప్పుడు పిలిచినా ఏ సమస్యగురించి వచ్చిన పరిష్కరించే విధంగా అందరికీ అందుబాటులో ఉండి పనులు చేశానని ఇకమీదట కూడా అలాగే ఉంటానని, కేసీఆర్ ముందుచూపు ప్రజలపై మమకారం కారణంగా బిందెలు తీసుకుని కుళాయిల వద్దకు పోయే రోజులనుండి ఇంటివద్దనే త్రాగునీరు అందేవిధంగా చేశారని, మరిన్ని అభివృద్ధి పనులకు కేసీఆర్ ను మూడోసారి ముఖ్య మంత్రిగా ఆశీర్వదించి ఆయన అడుగుజాడల్లో నియోజకవర్గ అభివృద్ధికి తనకు అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు.అదే విధంగా ఆడపడుచులకు మండల ప్రజలకు సద్దుల బతుకమ్మ మరియు దసరా శుభాకాంక్షలను తెలిపారు.

# విజయదశమి అందరికీ విజయాలు చేకూర్చాలి - వేముల

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 22 ప్రభాతవార్త*



విజయదశమి పండుగ అందరికీ విజయాన్ని , సుఖసంతోషాలను చేకూర్చాలని మాజి శాసన సభ్యులు నకిరేకల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం అన్నారు.దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండలం కేంద్రంలో కనదుర్గా కాలనీలో ఏర్పాటు చేసిన అమ్మవారి మంటపంలో ఆదివారం ఆయన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో వాసవీ భవన్‌లో ఏర్పాటు చేసిన అమ్మవారి మంటపంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు పనిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి కృప, ప్రజల ఆశీర్వాదంతో ఈ సారి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని, పార్టీ ప్రకటించినట్లుగా ఆరుగ్యారంటీల అమలుతో పాటు నియోజకవర్గ అభివృద్ధికి పూర్తి కృషి చేస్తానని అన్నారు.కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, దూదిమెట్ల సత్తయ్య, పాశం శ్రీనివాస్ రెడ్డి, వడ్డె భూపాల్ రెడ్డి, పుల్లెంల అచ్చాలు గౌడ్, ఆర్యవైశ్య సంఘం పట్టణ శాఖ అధ్యక్షుడు ఇడుకుళ్ళ భిక్షమయ్య, దోసపాటి ప్రసాద్, దోసపాటి కోటయ్య, కర్నాటి శ్రీనివాస్, ప్రజ్ఞాపురం సత్యనారాయణ, చట్టా సతీష్, తడకమళ్ళ నరేష్, గట్టు వికాస్, ఇడుకుళ్ళు సంపత్, కమిటి సభ్యులు ,స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# తాహీర్ అలీకి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే చిరుమర్తి

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 22 ప్రభాతవార్త*

నార్కట్‌పల్లి పట్టణానికి చెందిన టిఎస్ఆర్‌టిసి మెకానిక్ తాహీర్ అలీ గుడెపోటుతా ఆకస్మికంగా మృతి చెందగా విషయం తెకలుసుకున్న స్థానిక శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య ఆదివారం ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఆయన వెంట పుల్లెంల ముత్తయ్య, దుబ్బాక శ్రీధర్, యానాల సతీష్ రెడ్డి,వాజిద్ అలీ, మేడబోయిన శ్రీనివాస్, సైదులు తదితరులు ఉన్నారు.



# ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పరామర్శ

*చిట్యాల, అక్టోబర్ 22, ప్రభాతవార్త:*

మున్సిపాలిటీలోని 11వ వార్డుకు చెందిన దూదిమెట్ల రమేష్ అనారోగ్యంతో మృతిచెందారు. ఆదివారం నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మృత దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రమేష్ కుటుంబ సభ్యుల ను పరామర్శించారు. మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట రెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షులు పొన్నం లక్ష్మయ్య గౌడ్, గోధుమదగడ్డ జలందర్‌రెడ్డి, కందటి రమేష్‌రెడ్డి తదితరులు ఉన్నారు. ఫిష్ అండ్ గోట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు రమేష్ కుటుంబ సభ్యులను పరామర్శించారు.






# ప్రతి ఒక్కరు భక్తి భావం కలిగి ఉండాలి

*చిట్యాల, అక్టోబర్ 22, ప్రభాతవార్త:*



ప్రతి ఒక్కరు భక్తిభావం కలిగి ఉండాలని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. స్థానిక కనకదుర్గ దేవాలయంలో జరుగుతున్న దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆదివారం నిర్వహించిన రథోత్సవ కార్యక్రమంలోపాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్నవెంకట్‌రెడ్డి దేవాలయ చైర్మన్ శీలా సత్యనారాయణ, వివిధ పార్టీల నాయకులు జిట్టా నగేష్,పొన్నం లక్ష్మయ్య, గోదుమగడ్డ జలంధర్‌రెడ్డి, మెండే సైదులు, బూరుగు కృష్ణయ్య, దాసరి నరసింహా, జమానండ్ల శ్రీనివాస్‌రెడ్డి, పందిరి గీతారమేష్, బుద్ద విమల కృష్ణమూర్తి, జిట్టా చంద్రకాంత్,జిట్టా శేఖర్,గంటా శ్రీనివాస్‌రెడ్డి, పోలేపల్లి సత్యనారాయణ, జగినిబిక్షం, చిత్రగంటి ప్రవీణ్, జయారపు శివప్రసాద్, గంజివెంకటేశం, పోకల అచ్చాలు, వరకంతం నర్సిరెడ్డి తదితరులు ఉన్నారు.

# అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న గుత్తా అమిత్‌రెడ్డి

*చిట్యాల, అక్టోబర్ 22, ప్రభాతవార్త:*



నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో సంతోష్ నగర్ నందు 9వ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆదివారం గుతానత అఖిల అమిత్‌రెడ్డి రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి పూజా కార్యక్రమంలో పాల్గొని అన్నాదానాన్ని ప్రారంభిస్తూ కనకదుర్గ దేవి అందరిని సుఖ సంతోషాలతో ఉంచాలని అందరినీ కాపాడాలని కోరుకుంటూ ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో చేస్తున్న సంఘం సభ్యులను కొనియాడారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్నవెంకట్‌రెడ్డి,సంఘము అధ్యక్షులు గుండెబోయిన సైదులు, ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు, టిఆర్ఎస్ నాయకులు పొన్నం లక్ష్మయ్య, గోదుమగడ్డ జలేందర్‌రెడ్డి, తెరటిపల్లి హనుమంతు, కోనేటి కృష్ణ, జగన్, బిక్షంరెడ్డి మెండె సైదులు,సంఘం అధ్యక్షులు శిరబోయిన కృష్ణ, కడారి సత్యనారాయణ, కొల్లోజుశ్రీనివాస్, రాధాపరి గిరి, కొత్తపల్లి శ్రీనివాస్, కొత్తపల్లి నవీన్, కమ్మలపల్లి సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

# అమ్మవారికి పలువిధాలుగా నీరాజనాలు

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 22 ప్రభాతవార్త*



నార్కట్‌పల్లి మండల కేంద్రంలో ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో స్థానిక వాసవీ భవన్‌లో నిర్వహిస్తున్న దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా నియమ నిష్ఠలతో కొనసాగుతున్నాయి.శుక్రవారం అమ్మవారిని సరస్వతీ దేవి అలంకారంలో 101 చీరలతో అలంకరించి కొలుచుకున్నారు.సాయంకాలం పూజా సమయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆర్య వైశ్యుల కులదైవం వాసవీ మాత విగ్రహానికి పంచామృతాభిషేకం, సుగంధ ద్రవ్య అభిషేకములు, పుష్పాభిషేకములు, కనకాభిషేకములు నిర్వహించారు. ప్రతిరోజు వైవిధ్యమైన హారతులతో అమ్మవారిని కొలిచే కార్య క్రమంలో భాగంగా మహిళలందరూ తెలుపువర్ణ వస్త్రధారణతో గాజుల హారతిని అమ్మవారికి సమర్పించి భజనలు, స్తోత్రాలతో స్తుతించారు. కార్యక్రమంలో భవానీ దీక్షాధరులు, అమ్మవారి భక్తులు, పట్టణ ఆర్యవైశ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరికలు

మునగాల, అక్టోబర్ 22 (ప్రభాతవార్త)

మండల కేంద్రమైన మునగాల నుండి బిఎస్పీ నుండి పంది జాను ఆధ్వర్యంలో సుమారు 100 కుటుంబాలు ఆదివారం కోదాడ మాజీ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పద్మావతిరెడ్డి వారికి కాంగ్రెస్ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హయాంలోనే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందాయన్నారు. దేశాన్ని అభివృద్ధి చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్నారు. నేడు తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ కుటుంబం తమ స్వంత ప్రయోజనాలకు వాడుకుంటుందని ఆరోపించారు. ప్రస్తుత ఎన్నికల్లో ప్రజలు ఓటుతో బిఆర్ఎస్‌కు బుద్ధి చెప్పి కాంగ్రెస్‌కు అధికారం అప్పగించాలన్నారు. అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీ స్కీమ్‌లను తప్పకుండా అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొప్పుల జైపాల్‌రెడ్డి, వైస్ ఎంపిపి కొలిశెట్టి బుచ్చిపాపయ్య, జిల్లా కార్యదర్శి కాసర్ల కోటేశ్వరరావు, మైనార్టీ సెల్ అధ్యక్షుడు రషీద్, ఐఎన్‌టియుసి డివిజన్ అధ్యక్షుడు కాసర్ల శ్రీనివాస్, జానకిరెడ్డి, జిల్లేపల్లి వెంకటేశ్వర్లు, భీమపంగు శంకర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సబ్ స్టేషన్ వద్ద రైతుల ఆందోళన

చిలుకూరు, అక్టోబర్ 22 (ప్రభాతవార్త ;



మండలకేంద్రంలోని బేతవోలు గ్రామ సబ్ స్టేషన్ వద్ద చేన్నార్నారిగూడేం ఆచార్యులగూడెం గ్రామాల రైతులు ఆదివారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తమ గ్రామాలకు కరెంట్ కోతలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం చెప్పిన్న 24 గంటలు కరెంట్ ఇవ్వ కుండా అధికారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. విద్యుత్ సక్రమంగా అందించి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గంట పాటు ఆందోళన నిర్వహించడంతో భారీగా వాహనాలు రాక పోకలు నిలిచిపోయ్యాయి.

# బాధితుడిని పరామర్శించిన కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి

హాలియా, (ప్రభాతవార్త, అక్టోబర్ 22:



అనుముల మండలం కుపాస్‌పల్లి గ్రామంలోని అడెపు యాదయ్య పూరిగుడిసె విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో దగ్ధం కావడంతో బాధితుడిని కాంగ్రెస్ పార్టీ సాగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కుందూరు జైవీర్‌రెడ్డి ఆదివారం పరామర్శించారు. ఈసందర్భంగా బాధితునికి తనవంతు ఆర్థిక సహాయాన్ని అందజేసి నిరుపేద కుటుంబం అయిన యాదయ్యను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు రావుల రాంబాబు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు వద్దిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, సర్పంచ్‌లు రాములు, గోనే నరేందర్‌రావు, కట్టా నారాయణరెడ్డి, గానోతుల సోమిరెడ్డి, సీనియర్ నాయకులు కుందూరు రాజేందర్‌రెడ్డి, చల్లా మట్టారెడ్డి, నకిరేకంటి సైదులు, జూపల్లి శ్రీనివాస్, చెరుపల్లి ముత్యాలు, పిల్లి అంజనేయులు, తక్కెళ్లపల్లి సైదులు, భానుచందర్‌రెడ్డి, పేర్ల కొండలు, సాజిద్, యడవల్లి రంజిత్‌కుమార్, గౌస్, అంజి తదితరులు పాల్గొన్నారు. .

# సొంత గూటికి చేరిన ఎంపీపీ, జెడ్‌పీటీసీ

మునగాల, అక్టోబర్ 22, (ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ఎన్నికల హడావుడి ప్రారంభం కావడంతో వలస ప్రక్రియ జోరుగా జరుగుతుంది. కోదాడ నియోజకవర్గంలో అధికార పార్టీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అసమతి వర్గంలో మునగాల మండలానికి చెందిన ఎంపీపీ ఎలక బిందు, జెడ్‌పీటీసీ నెలపాటి ప్రమీళాలు కూడా చేరారు. గతంలో మారిన పరిమాణాల దృష్ట్యా వీరి ఇరువురు టీఆర్ఎస్ పార్టీలో నేటి వరకు కొనసాగారు. ఆదివారం ఉత్తమ్‌కుమార్ రెడ్డి సమక్షంలో ఎంపీపీ జెడ్‌పీటీసీలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. బలమైన నాయకత్వాన్ని కలిగి ఉన్న ఎంపీపీ జెడ్‌పటీసీలు కాంగ్రెస్ లో చేరడంతో టీఆర్ఎస్‌కు భారీ స్థాయిలో నష్టం వాటిని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బుచ్చి పాపయ్య, వేనపల్లి చంద్రరావు, ఎంపీటీసీ రజిత జానకిరెడ్డి, ఎంపీటీసీ 2 కల్పనా శ్రీనివాస్‌రావు, రామారావు, వెంపటి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ కాంగ్రెస్ సమావేశానికి కదిలిన కార్యకర్తలు

అనంతగిరి (ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కోదాడ పట్టణంలోని జగబాబు ఫంక్షన్ హాల్లో ఆదివారం నిర్వహిస్తున్న ముఖ్య కార్యకర్తలు నాయకుల సమావేశంతో పాటు నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ అగ్రనేతల చేరికలు సందర్భంగా అనంతగిరి మండల ఖానాపురం గ్రామం నుండి భారీ సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు సమావే శానికి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా గ్రామంలో ద్విచక్ర వాహనాలతో భారీగా ర్యాలీ నిర్వహించి సమావేశానికి తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు కనగాల వీరయ్య, ఉపాధ్యక్షులు గాదరామారావు, గ్రామ మాజీ సర్పంచ్ గాదే వెంకన్న కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# వాడ వాడల ఘనంగా సద్దుల బతుకమ్మ

- గ్రామాల్లో వెల్లివిరిసిన పూల పండుగ

గరిడేపల్లి, అక్టోబర్ 22 (ప్రభాతవార్త



మండలంలోని అన్ని గ్రామాల్లో ఆదివారం సద్దుల బతుకమ్మను ఘనంగా నిర్వహించారు. ప్రతి గ్రామంలో పూల పండుగ వెల్లివిరిసింది. వేకువజామునుంచే పూల సేకరణ చేసి ఉదయం నుంచి బతుకమ్మలను పేర్చి సాయంత్రం పూల సంబురాలను ఆటపాటలతో మహిళలు కన్నులపండుగగా జరుపుకున్నారు. గ్రామాల్లో మహిళలు దేవాలయాల వద్ద బతుకమ్మలను చేర్చి సంప్రదాయ ఆటపాటలతో అలరించారు. మహిళలు, చిన్నారులు, యువతులు ఎంతో ఉల్లాసంగా ఆహ్లాదకరమైన వాతావరణంలో పూల సంబురాలను వేడుకలా జరుపుకున్నారు. బతుకమ్మలను ఒక వద్ద చేర్చి గౌరమ్మ పూజ చేసి బతుకమ్మల చుట్టు తిరుగుతు పాటలు పాడుతు ఆనందోత్సవాల మధ్య సద్దుల బతుకమ్మను ఘనంగా నిర్వహించుకున్నారు. అనంతరం గ్రామాల శివారులో ఉన చెరువులు, కాలువలలో బతుకమ్మలను తీసుకెళ్లి దీపాలు వెలిగించి వదులుతారు. దసరా సెలవులు కావటంతో గ్రామాల్లో ప్రతి ఇంటిలో ఆడపడుచులు, మనమలు, మనుమరాళ్లు రాకతో కళకళలాడాయి.




# దుర్గాదేవిగా భక్తులకు దర్శనం

నడిగూడెం, అక్టోబర్ 22 (ప్రభాతవార్త



దేవీ నవరాత్రుల్లో భాగంగా ఆదివార ం అమ్మవారు దుర్గాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. రోజుకొక అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిస్తున్నారు. పలువురు దంపతులు పీటలపై కూర్చుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. నడిగూడెం యాదవ బజార్‌లో గణేష్ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. పెద్ద ఎత్తున భక్తులు అన్నదానంలో పాల్గొన్నారు. రామాపురం, సిరిపురం, వల్లాపురం, రత్నవరం, బృందావనపురం తదితర గ్రామాల్లో దేవీనవరాత్రోత్సవాలు ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. విగ్రహాల వద్ద నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. తీర్థప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిశాయి. బృందావనపురంలో నవభారతి యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదానం నిర్వహించారు. సింగిల్‌విండో చైర్మన్ పుట్టా రమేష్‌గౌడ్, ఎంపిటిసి గోలి సునీత, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. పెద్ద ఎత్తున భక్తులు అన్నదానంలో పాల్గొన్నారు.

# ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

నడిగూడెం, అక్టోబర్ 22 (ప్రభాతవార్త



మండల కేంద్రమైన నడిగూడెం, చుట్టుపక్కల గ్రామాల్లో ఆదివారం సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా భక్తిశ్రద్ధలతో మహిళలు నిర్వహించారు. బంతి, చామంతి, తంగేడు తదితర పూలతో నిలువెత్తు బతుకమ్మలను ఆకర్షణీయంగా పేర్చారు. నడిగూడెం శ్రీ కోదండరామస్వామి ఆలయంలో బతుకమ్మలను ఒకచోట పెట్టి చుట్టూ తిరుగుతూ చప్పట్లు కొడుతూ పాటలు పాడారు. మహిళలు పెద్ద సంఖ్యలో వేడుకల్లో పాల్గొని గౌరమ్మకు ప్రత్యేక పూజలు చేపట్టి నైవేద్యం సమర్పించారు. రత్నవరం, బృందావనపురం, తెల్లబెల్లి, రామచంద్రాపురం, శ్రీరంగాపురం, చాకిరాల తదితర గ్రామాల్లో సద్దుల బతుకమ్మ వేడుకలు ఆనందోత్సాహాలతో నిర్వహించారు. వేడుకల అనంతరం బతుకమ్మలను చెరువుల్లో నిమజ్జనం చేశారు. మహిళలు వాయినాలను ఇచ్చుకున్నారు.

# నాగార్జునసాగర్‌లో బతుకమ్మ సంబరాలు

**నాగార్జునసాగర్, అక్టోబరు 22 ప్రభాతవార్త :** నాగార్జునసాగర్‌లోని పైలాన్‌కాలనీలో బతుకమ్మ సంబరాలు కాలనీ మహిళలు ఘనంగా నిర్వహించారు. రకరకాల పువ్వులతో బతుకమ్మలను పేర్చి అందంగా తీర్చిదిద్ది భక్తి శ్రద్దలతో కోలాటం ఆడి బతుకమ్మ పాటలను పాడుతూ చూపరులను మైమరిపించారు.



## ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

అడ్డగూడూరు ప్రభాతవార్త:



మండలంలోని చౌళ్ళరామరంలో సద్దుల బతుకమ్మ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. గ్రామంలో మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి నూతన దుస్తులను ధరించి పెద్దచెరువు వద్ద బతుకమ్మ ఆటలు ఆడారు. అనంతరం పోయిరావమ్మా గౌరమ్మ అంటూ చెరువులో నిమజ్జనం చేసి వీడ్కోలు పలికారు. మాజీ సర్పంచ్ కొమ్మిడి శకుంతల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. మిగతా గ్రామాల్లో సద్దుల బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.

## బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

అడ్డగూడూరు ప్రభాతవార్త:



మండల పరిధిలోని అజింపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త ఇటికాల ఈదప్ప ఇటీవల మృతి చెందడం జరిగింది. అట్టి విషయాన్ని తెలుసుకున్న మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తిపిరెడ్డి మెగారెడ్డి ఆదివారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ యువజన అధ్యక్షులు లింగాల అశోక్ గౌడ్, సర్పంచ్ బొమ్మగాని ప్రవళిక మల్లేష్ గౌడ్, గ్రామశాఖ అధ్యక్షుడు కన్నెబొయిన ఎలెందర్, ఎంపీటీసీ బట్ట చిన్న వెంకటయ్య, నాయకులు గణగాని వెంకన్న, ఇటికాల బచ్చయ్య, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నకిరేకల్‌లో సద్దుల బతుకమ్మ వేడుకలు

నకిరేకల్, అక్టోబర్ 22 ప్రభాతవార్త



సద్దుల బతుకమ్మ వేడుకలు ఆదివారం నకిరేకల్ పట్టణంలోని నాలుగవ వార్డు విద్యానగర్ పటేల్ నగర్‌లో ఘనంగా బతుకమ్మ వేడుకలు జరిగాయి మహిళలు రంగురంగుల పూలతో అందంగా బతుకమ్మ పేర్చి నూతన దుస్తులు ధరించి బతుకమ్మ ఆటపాటలు ఆడారు. అనంతరం పోయి రావమ్మ గౌరమ్మ అంటూ వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలో యాట మధుసూదన్‌రెడ్డి, చెరుకూరి చెన్నయ్య, మధురాబార్ మల్లికార్జున్, చంద్రశేఖర్‌రెడ్డి,కేశవరెడ్డి,వెంకట్‌మోహన్,వీరు ప్రథమ బహుమతి, ద్వితీయ బహుమతి, తృతీయ బహుమతిలను అందజేశారు. నకిరేకల్ మండలంలో అన్ని గ్రామాలలో సద్దుల బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.

## బీజేపీ అధిష్టానానికి ధన్యవాదాలు

రాజాపేట ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో మొదటి జాబితాలో 52 మందిని సెలెక్ట్ చేసి ఫైనల్ చేయగా అందులో 12 మంది మహిళలకు అసెంబ్లీ స్థానాల్లో టికెట్లు ఇవ్వడం గర్వించదగ్గ విషయమని, తెలంగాణ రాష్ట్రంలో ఏ పార్టీ చేయని జరగని, గొప్ప నిర్ణయాలు మోడీ ప్రభుత్వంలోనే సునాయాసంగా జరుగుతాయని, అందుకు నిదర్శనం మొదటి విడతలోనే 12 మంది మహిళలకు అసెంబ్లీ స్థానాలను కల్పించడం, భారతీయ జనతా పార్టీ వివిధ రకాల మోర్చాలతో పెనవేసుకున్న బలమైన పార్టీ అని తెలియజేస్తూ, పార్టీ బలోపేతానికి మహిళా మోర్చా ఎల్లప్పుడు ముందే ఉంటుందని జిల్లా ప్రధాన కార్యదర్శి బుల్లెట్ మాధురిచంద్ర అన్నారు. ఆదివారం ఆమె విలేకరులతో మాట్లాడారు.

## ఆశీర్వదిస్తే రఘునాధపురంను మండలం చేస్తా: బీర్ల

రాజాపేట ప్రభాతవార్త:



ఎన్నికల్లో ఓటు వేసి ఎమ్మెల్యేగా గెలిపించి ఆశీర్వదిస్తే తప్పకుండా రఘునాధపురం గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేస్తానని ఆలేరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య హామీ ఇచ్చారు. ఆదివారం రాజాపేట మండలం రఘునాధపురం గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా కండువా కప్పి ఆహ్వానించి ఆయన హామీ ఇచ్చారు. రాజాపేట మండలం రఘునాధపురం గ్రామానికి చెందిన పెద్దిరాజు పెద్దమ్మ ముదిరాజ్ సంఘం సభ్యులు దళిత కుటుంబాలు కలిసి సుమారు 150 మంది టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య సమక్షంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. రఘునాధపురం పెద్దిరాజు పెద్దమ్మ సంఘం అధ్యక్షుడు పిట్టల సాయిలు, ఉపాధ్యక్షుడు పెద్ద సిద్దులు, కార్యదర్శి తమ్మలి దశరథ, సహాయ కార్యదర్శి తమ్మలి కపిల్, కోశాధికారి ఉప్పుంతల స్వామి, అదేవిధంగా కలకుంట్ల సంపత్ ఆధ్వర్యంలో దళితులు కాంగ్రెస్‌లోకి చేరారు.

## బేగంపేట పాల సొసైటీ కేంద్రంలో బోనస్ అందజేసిన చైర్మన్ తోట సత్తయ్య గౌడ్

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం బేగంపేట పాలు ఉత్పత్తి సహకార సహాయక సంఘం చైర్మన్ తోట సత్య ఆధ్వర్యంలో ఆదివారం పాడి రైతులకు బోనస్ దసరా కానుకగా అందజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ఎడ్ల భూపాల్ రెడ్డి, చింతగారి అంజయ్య, ఎడ్ల బుచ్చిరెడ్డి, నీలం నర్సింలు, రామస్వామి, ఎడ్ల అచ్యుతానంద రెడ్డి, మంత్రాల సుమన్, పాలకవర్గం సభ్యులు, మాజీ జెడ్పీటీసీ జిల్లా బిక్షపతి, మాజీ ఎంపీటీసీ భోగా హరినాథ్, పాడి రైతులు పాల్గొన్నారు.




## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం

మఠంపల్లి అక్టోబర్ 22 ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చ కులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మీనర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

ఆలేరు, అక్టోబర్ 22, ప్రభాతవార్త:



ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని రైతాంగాన్ని ఆదుకోవాలని టీపీసీసీ కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం రోజున ఆలేరు పట్టణ కేంద్రం కొల్లూరు గ్రామంలో ధాన్యం కేంద్రాలలో ధాన్యాన్ని పరిశీలించారు. వరికి క్వింటాకు 2,800, పత్తి పంటకు క్వింటాకు 15,000 మద్దతు ధర ఇచ్చి రైతులకు సహకరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొల్లూరు కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు శ్రీపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పిల్లలమర్రి శంకరయ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు

## 29న ఆలేరుకు సీఎం కేసీఆర్

ఆలేరు, అక్టోబర్ 22, ప్రభాతవార్త:

ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ నెల 29న ఎన్నికల ప్రచారం నిమిత్తం ఆలేరు నియోజకవర్గంకు రానున్నారు. పట్టణ కేంద్రంలో స్థానిక సాయి ప్రశాంత్ వెంచర్ ఆవరణంలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభలో సీఎం పాల్గొని మరోసారి బీఆర్ఎస్‌కు ఓటు వేసి ఆశీర్వదించాలిన ప్రజలను కోరనున్నారు. అని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి ఆదివారం రోజున సభా స్థలాన్ని పరిశీలన చేశారు. ఈ సందర్భంగా విలేకర్ల సమావేశం లో మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గం స్థాయిలో జరిగే భారీ బహిరంగ 50000 మందితో సభను విజయవం చేయాలని కోరారు.



# మిర్యాలగూడలో ఘనంగా సద్దుల బతుకమ్మ

మిర్యాలగూడ క్రైం,అక్టోబర్ 22 (ప్రభాతవార్త)

మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా అదివారం సద్దుల బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. 8 రోజుల పాటు నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో చివరి రోజైన అదివారం సద్దుల బతుకమ్మ పేరిట వేడుకలను అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పూలను దేవతలుగా పూజించే బతుకమ్మ కోసం రంగురంగుల పూలను పేర్చి శక్తికోలది వివిధ రూపాల్లో అలంకరించి పసుపుతో గౌరవమ్మను చేసి సంప్రదాయబద్దంగా అయా కూడళ్లలో ఏర్పాటు చేసి ఆటపాటలు,





డిజేమోతలతో నృత్యాలు చేస్తూ బతుకమ్మకు నీరాజనాలు అర్పించారు. లోకంలో అందరూ సుఖశాంతులతో ఉండాలని కోరుతూ అనంతరం బతుకమ్మలను సమీపంలోని చెరువులు, కాలువల్లో నిమజ్జనం చేశారు. మిర్యాలగూడ పట్టణంలోని ప్రధాన దేవాలయాలు, ప్రభుత్వ జూనియర్ కళాశాల, హౌజింగ్‌బోర్డుకాలనీ, ఎన్ఎస్‌పి క్యాంపుగ్రౌండ్, ఈదులగూడెం, ఇందిరమ్మకాలనీలోని 6వ వార్డు, బంగారుగడ్డ, నాగార్జుననగర్‌లోని నాగార్జునజూనియర్ కళాశాలల్లో, రెడ్డికాలనీ, సీతారాంపురం, గీతామందిర్ తదితర కాలనీల్లో మహిళలు నూతన దుస్తులు ధరించి బతుకమ్మలను తలపై పెట్టుకొని ర్యాలీగా బయలుదేరి వెళ్లడం కన్నులపండుగా దర్శనమిస్తోంది. అదే విధంగా పట్టణంలోని నాగార్జుననగర్‌కాలనీలోని నాగార్జున జూనియర్ కళాశాలలో నిర్వహించిన సద్దుల బతుకమ్మ వేడుకలకు ముఖ్యఅతిధిగా మిర్యాలగూడ ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ మహిళల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు బతుకమ్మ పోటీలు ఎంతో ఉపకరిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో అదే విధంగా మిర్యాలగూడ పట్టణంలోని ఎస్‌విగార్డెన్స్‌లో సద్దుల బతుకమ్మ సందర్భంగా మిర్యాలగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. అనంతరం మహిళలతో పలు నృత్యాలు, కోటాలు, ఆటపాటలు చేశారు. అమె వెంట కౌన్సిలర్ శాగం జయలక్ష్మి, బిసి మహిళా రాష్ట్రనాయకురాలు పందిర్ల పద్మావతిలున్నారు. అదే విధంగా 30వ వార్డులో కౌన్సిలర్ కుర్రా చైతన్యకోటేశ్వర్‌రావు అధ్వర్యంలో సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు.




## దసరా శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భాస్కర్‌రావు

మిర్యాలగూడ క్రైం,అక్టోబర్ 22 (ప్రభాతవార్త)



మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలకు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎమ్మెల్యే దసరా పండుగ గురించి విశిష్టత తెలుపుతూ దుర్గాదేవి తొమ్మిది రోజుల పాటు రాక్షసులను వెంటాడి సంహారించిందని, పదవ రోజు రాక్షసులపై విజయం సాధించిందని, దానికి గుర్తుగా దసరా పండుగ (విజయదశమి) జరుపుకుంటున్నారన్నారు. తొమ్మిది రోజులు నవరాత్రి పూజల్లో పునీతుడై జీవుడు దశమి తిథి పూజల్లో విద్యాశక్తి అనుగ్రహాన్ని పొందుతాడని పురాణాలు ఉచరిస్తున్నాయన్నారు. దసరా పండుగను నియోజకవర్గంలోని ప్రజలందరు ఆనందోత్సవాల నడుమ జరుపుకోవాలని కోరారు.

# తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ

### డాక్టర్ రమాదేవివెంకట్‌యాదవ్

మిర్యాలగూడ రూరల్, అక్టోబర్ 22 (ప్రభాతవార్త)


తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ రమాదేవివెంకట్‌యాదవ్ అన్నారు. అదివారం పట్టణంలోని ఈదులగూడెంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలకు ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ మహిళల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు బతుకమ్మ వేడుకలు ఎంతో ఉపకరిస్తాయన్నారు. మహిళలకే ప్రతీకంగా నిర్వహించుకునే బతుకమ్మ గొప్పతనాన్ని భవిష్యత్ తరాలకు అందించాలని కోరారు. అనంతరం సుందరంగా బతుకమ్మలను తీర్చిదిద్దిన మహిళలకు ప్రోత్సా హక



బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు చిమట శ్రీనివాస్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## యువతకు స్ఫూర్తిదాయకం కోమరంభీమ్ పోరాటం

మిర్యాలగూడ రూరల్, అక్టోబర్ 22 (ప్రభాతవార్త)



యువతకు కోమరంభీమ్ పోరాటం స్ఫూర్తిదాయకమని ఉమ్మడి నల్లగొండ షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మాద్దుల శ్రీనివాస్ అన్నారు. అదివారం కోమరంభీమ్ జయంతి సందర్భంగా స్థానిక అమరవీరుల స్థూపం వద్ద అయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అదివాసుల్లో చైతన్యం కలిగించి పోరాటం చేసిన గొప్ప కోమరం భీమ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాలోతు దశరనాయక్, వజ్రగిరి అంజయ్య, తిరందాస్ విష్ణు, కొత్తపల్లి బాబురావు, అహ్మద్‌ఖాన్, రావిరాల అంజయ్య, సైదానాయక్, కిషన్, బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## యువత విద్యావకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

పెన్‌పహాడ్, అక్టోబర్ 22, (ప్రభాతవార్త):



యువత చదువుపై దృష్టి పెట్టి ప్రభుత్వ కొలువులు సాధించాలని సూర్యాపేట డీఎస్పీ శ్రీ నాగభూషణం అన్నారు. శనివారం రాత్రి భక్తలాపురం గ్రామంలో చైతన్య వేదిక వారు నిర్వహించిన దసరా ఉత్సవాల్లో భాగంగా బీరవోలు శ్రీహర్ష ఆధ్వర్యంలో జరిగిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగభూషణం మాట్లాడుతూ యువతపై తల్లిదండ్రులు పెట్టుకున్న ఆశలను చదువు ద్వారానే సాకారం చేసుకోవచ్చునని తెలిపారు. చదువు కోవడానికి పేదరికం అడ్డుకాదని ఉన్న అవకాశాలను ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించి ఆహ్వానించిన చైతన్య వేదిక సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామమాజీ సర్పంచి, సీఐటీయు జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, నల్లపు రాంమ్మూర్తి, గోపాల్‌దాస్ శ్రీరాములు, పసుపులేటి రమేస్, నాయుడు, నెమ్మాది ఆదివయ్య, క్రాంతి రణదీర్, గోపాల్‌దాస్, సాయికుమార్, నెమ్మాది లింగరాజు, సతీస్, జానకిరాములు, వార్డు మెంబర్

# ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

ఆలేరు, అక్టోబర్ 14, (ప్రభాతవార్త):



ఆలేరు మున్సిపల్ పరిధిలో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం రోజున స్థానిక పట్టణ కేంద్రంలో దుర్గమాత దేవి ఆవరణంలో బతుకమ్మను గునుగు పువ్వుతో పాటు వివిధ రకాల పూలతో బతుకమ్మను పేర్చి గౌరమ్మను తయారు చేశారు. చిన్న పెద్ద తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరు వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం సమీప పెద్ద వాగులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ వైస్ చైర్మన్ మొరిగాడి మాధవి వెంకటేష్, కౌన్సిలర్ బేతి రాములు, కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షులు నీలం పద్మ, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని పార్టీలు మిర్యాలగూడ ఎమ్మెల్యే టికెట్ బిసిలకే కేటాయించాలి

మిర్యాలగూడ క్రైం, అక్టోబర్ 22 (ప్రభాతవార్త)



రాబోయే ఎన్నికల్లో మిర్యాలగూడ ఎమ్మెల్యే టికెట్ బిసిలకు కేటాయించాలని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కండ్లకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని విగ్రహానికి అందజేశారు. కాంగ్రెస్ పార్టీ ఉదయపూర్ డిక్లరేషన్ అమలు చేయాలని కోరారు. అన్ని పార్టీలు బిసిలకు ఇవ్వకపోతే రానున్న ఎన్నికల్లో బిసిల తడఖా చూపిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, జానపాటి రవి, గుడపూరి సత్యనారాయణ, సాయిరాం, నాగరాజు, రాంబాబుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసుల రాజ్యాధికారం కోసం తుడుం మోగించాల్సిందే



### తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు సాకి లక్ష్మణ్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**
ఆదివాసి గిరిజనుల కోసం మరోసారి పోరాటం చేయాల్సి వస్తుందని, మన రాజ్యాధికారం కోసం తుడుంమోగించాల్సిందే నా అని తుడుం మోగించే సమయం ఆసన్నమైందని జిల్లా తుడుందెబ్బ అధ్యక్షుడు సాకి లక్ష్మణ్ అన్నారు. కొమురం భీం 123వ జయంతి సందర్భంగా తుడుం దెబ్బ నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా గొరిల్లా పోరాటంచేసిన గొప్ప యోధుడు కొమురంభీమ్ అని అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలో ఆదివారం రోజున కొమురంభీం విగ్రహాలకు పూలమాలవేసి ఘనంగా నివాలులర్పించారు. అడవిని జీవనోపాధిగా చేసుకున్న కొమురంభీం నిజాంలను ఎదిరించాడని తెలిపారు. నిజాం సైనికులకు వ్యతిరేకంగా ఆయుధాలతో పోరాటం చేశాడన్నారు. పశువుల కాపలర్లపై విధించిన సుంకానికి వ్యతిరేకంగా ఉద్యమించాడని, జల్ జంగల్ జమీన్ అనే నినాదంతో ఉద్యమించి వీర మరణం పొందాడని కొనియాడారు. కొమురంభీం ఆదివాసి ఆత్మగౌరవ ప్రతీక అని అన్నారు. ఉమ్మడి జిల్లా అడవుల్లో భీం పోరాటం జరిగి నేటికి 72 ఏళ్ల పూర్త కావస్తున్నదని తలెఇపారు. బ్రిటిష్ చట్టాలకు వ్యతిరేకంగా బిర్సా ముండా , సంతాల్లు తిరుగుబాటు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎసిఎస్ మాజీ వైస్ చైర్మెన్ మంద మల్లేష్, పిఎసిఎస్ డైరెక్టర్ బోసని రాజేశ్వర్, తుడుం దెబ్బ జిల్లా ఉపాధ్యక్షులు జాన్ సత్య, సర్పంచ్ సూరపు సాయన్న, నాయక్‌పోడ్ సేవా సంఘం మాజీ అధ్యక్షులు ముసలి చిన్నయ్య, అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటస్వామి, జిల్లా అధ్యక్షుడు బత్తుల రంజిత్, అన్వర్, కౌన్సిలర్ సూరి రమణయ్య, సాౖమాట్,నరేష్, తదితర ఆదివాసి నాయకులు పాల్గొన్నారు.




## మహేశ్వర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ ఉపసర్పంచ్ బీజేపీలో చేరిక

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**
నిర్మల్ రూరల్ మండలం అక్కాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ ఉప సర్పంచ్ గుమ్ముల గంగన్న, వార్డుమెంబర్స్ గుమ్ముల రెడ్డి, బైరి వెంకన్న, తోకల లింబన్న, పీఏసీఎస్ డైరెక్టర్ సాయెందర్, గంగపుత్ర సంఘం



అధ్యక్షులు రవి, మాజీ వార్డు మెంబర్ గుమ్ముల సాయన్నతోపాటు వెంకటేశ్వ ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షులు నర్సయ్యతోపాటు యూత్ సభ్యులు సుమారు 50 మందికి పైగా బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి సమక్షంలో భారతీయ జనతాపార్టీలో చేరారు. ఈ సందర్భంగా మహేశ్వర్‌రెడ్డి వారికి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రావుల రాంనాథ్, చిన్నయ్య, లింగన్న, రమణ, ముత్యం, రాజేంధర్‌తోఎ పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దుర్గాదేవి మండపాల వద్ద జాన్సన్ నాయక్ ప్రత్యేక పూజలు

### పెంబి మండలంలో పర్యటన, భారీ బైక్ ర్యాలీ
### క్రీడల్లో యువతకు అండగా ఉంటా
### బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాన్సన్ నాయక్

**పెంబి, ప్రభాతవార్త :**
యువత క్రీడల్లో రాణించడానికి ప్రత్యేక కృషి చేస్తానని ఖానాపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాన్సన్ నాయక్ అన్నారు. ఆదివారం పెంబి మండలంలో పర్యటించిన జాన్సన్ నాయక్‌ను మండలంలో భారాసా నాయకులు , యువత అధిక సంఖ్యలో పాల్గొని స్వాగతం పలికారు. భారీబైక్ ర్యాలీ నిర్వహించారు. పెంబి మండల కేంద్రంలోని హరిహర దేవస్థానంలో ప్రతిష్టించిన దుర్గాదేవి వద్ద ఎమ్మెల్యే అభ్యర్థి జాన్సన్ నాయక్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తాటిగూడ, తర్యగ్రామాల్లో పర్యటించి బీఆర్ఎస్ పార్టీని ఆరాధించాలని, కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు.

లోతర్యా తండా గ్రామంలో వాలీబాల్ పోటీలలో పాల్గొని గెలుపొందిన జట్టులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించాలని, క్రీడలతోనే ఆరోగ్యం, మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. రానున్న రోజుల్లో ఖానాపూర్ నియోజకవర్గంలో యువతకు క్రీడల్లో ప్రోత్సహించాలని తనవంతు సహకారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సల్ల నరేంధర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ గంగారెడ్డి, సర్పంచ్‌లు పూర్ణ చందర్‌గౌడ్, విలాస్, మహేంధర్, సుధాకర్, శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి ఆరె రాజేంధర్, సీనియర్ నాయకులు విలాస్, రాజేంధర్, సుతారి మహేంధర్, నర్సయ్య, గోదూరి సరోజ, శంకర్, మల్లేష్, భారీ సంఖ్యలో యువత, కార్యకర్తలు పాల్గొన్నారు.





## నియోజకవర్గ ప్రజలు బీజేపీ వైపు ఉన్నారు

### ముధోల్ బీజేపీ అభ్యర్థి రామారావు పటేల్

**నిర్మల్ జిల్లాప్రతినిధి, ప్రభాతవార్త :**



వచ్చే ఎన్నికల్లో ముధోల్ నియోజకవర్గంలో బీజేపీ గెలిచి ప్రధాని మోడీకి గిఫ్ట్ ఇస్తానని ఆపార్టీ అభ్యర్థి రామారావు పటేల్ పేర్కొన్నారు. బీజేపీ అధిష్టానం ఆదివారం తొలి జాబితా విడుదల చేసిన నేపథ్యంలో భైంసాలోని తన నివాసంలో ప్రెస్‌మీట్ నిర్వహించారు. తనపై ఎంతో నమ్మకంతో ముధోల్ టికెట్టు ఇచ్చిన ప్రధాని మోదీ, కేంద్రమంత్రి అమిత్‌షా, ప్రసిడెంట్ నడ్డాలతో పాటు రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి, జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్, ఎంపీ సోయం బాపురావులకు ధన్యవాదాలు తెలియజేశారు. నియోజకవర్గ ప్రజలు బీఆర్ఎస్ సర్కారుపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, బీజేపీ వైపు మొగ్గు చూపుతున్నారన్నారు. తనను ఎమ్మెల్యేగా గెలిపించి అసెంబ్లీకి పంపాలని రామారావు పటేల్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గ రూపు రేఖలు మార్చి, అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తానని వెల్లడించారు. తనను నమ్ముకున్న కార్యకర్తలకు అండగా ఉంటానని చెప్పారు. ప్రతీ ఒక్కరూ తన గెలుపుకోసం కృషిచేయాలని కోరారు. ఇందులో లీడర్లు గంగాధర్, దత్తు,శ్రీనివాస్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## ప్రజలను మోసం చేసిన కేసీఆర్‌కు గుణపాఠం తప్పదు

### కాంగ్రెస్‌లో చేరిన చిట్యాల్ ఉప సర్పంచ్, మైనార్టీ యువకులు

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**
కల్లబొల్లి మాటలతో ప్రజలను మోసం చేసిన సీఎం కేసీఆర్‌కు ఈ ఎన్నికల్లో గుణపాఠం తప్పదని నిర్మల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, డీసీసీ అధ్యక్షుడు కూచాడి శ్రీహరిరావు అన్నారు. నిర్మల్ రూరల్ మండలంలోని చిట్యాల గ్రామ ఉపసర్పంచ్ బొంపాల చిన్నయ్య, జిల్లా కేంద్రంలోని రాంనగర్‌కి చెందిన నిజాముద్దిన్, గాజులపేట్‌కు చెందిన షెహబాజ్, మొయిన్, ముస్లిం మైనార్టీ యువకులు ఆదివారం పెద్ద ఎత్తున కాంగ్రెస్‌లో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో ఏ ఒక్కవర్గానికి న్యాయం జరుగలేదని అన్నారు. అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలను అమలుచేసి తీరుతామని అన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతీ మహిళకు రూ.2500 అందిస్తామని, రూ.500లకే గ్యాస్ సిలిండర్ ఇస్తామన్నారు. భూమిలేని రైతు కూలీలకు రూ12 వేలు, రైతులకు, కౌలు రైతులకు రూ.15 వేలు అందిస్తామన్నారు. గృహలక్ష్మి పథకం ద్వారా ప్రతీ ఇంటికి రూ.200 యూనిట్ల ఉచిత విద్యుత్ , ఆరుగ్యారెంటీలను అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచే అమలు చేస్తామన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ ఒకే గూటి పక్షులని రెండు పార్టీలను భూస్తాపితం చేయాలని అన్నారు.

- మైనార్టీలకు కేసీఆర్ చేసిన మోసం గుర్తించాలి... 2014,2018 ఎన్నికల్లో కేసీఆర్ మైనార్టీలకు హామీలు ఇచ్చి మోసం చేసి ఓట్లు వేయించుకున్నారని ఆయన చేసిన మోసాన్ని మైనార్టీలంతా గుర్తించారని, నిర్మల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, డీసీసీ అధ్యక్షుడు కూచాడి శ్రీహరిరావు అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని రాంనగర్, గాజులపేట్‌కు చెందిన ముస్లిం మైనార్టీ యువకులు పెద్ద ఎత్తున హస్తం పార్టీలో చేరారు. మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్ మైనార్టీ బందు మోసం చేసిన సీఎం కేసీఆర్‌కు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.





## తుంగతుర్తి నియోజకవర్గ బిజేపీ అభ్యర్థిగా కడియం రామచంద్రయ్య

మోత్కూరు, ప్రభాతవార్త :



భారతీయ జనతా పార్టీ తుంగతుర్తి నియోజకవర్గం బిజేపీ అభ్యర్థిగా నియమిస్తున్నట్లు ఆ పార్టీ అధిష్టానం ఆదివారం విడుదల చేసిన తొలి అభ్యర్థుల జాబితాలో పేర్కొంది. దీంతో బిజేపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. కడియం రామచంద్రయ్యను శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధికారి ప్రతినిధి గౌరి శ్రీనివాస్, కో.కన్వీనర్ కురాకుల వెంకన్న, మున్సిపాలిటీ అధ్యక్షుడు పోచం సోమయ్య, రామ్, రూరల్ అధ్యక్షుడు దిటి సందీప్, ప్రధాన కార్యదర్శి మహేష్, రూరల్ ఉపాధ్యక్షుడు గుదే మధుసూదన్, మండల ఎస్సీ మోర్చా కొంపెల్లి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సమితి ర్రాష సెల్ అధ్యక్షుడిగా వెంకటేశ్వర్లు

మోత్కూరు, ప్రభాతవార్త :



తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సమితి రాష్ట్ర మీడియా సెల్ అధ్యక్షుడిగా బి. వెంకటేశ్వర్లు నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెలంగాణ వెంకన్న ఈ నియామకం పత్రాన్ని బి. వెంకటేశ్వర్లుకు ఆదివారం అందజేశారు. సీనియర్ జర్నలిస్టు వెంకటేశ్వర్లు మలిదశ ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొన్న ఉద్యమ నేత అని తెలంగాణ వెంకన్న పేర్కోనడం జరిగింది. తెలంగాణ ఉద్యమ కారుల హక్కులు ఆకాంక్షలు సంక్షేమ కోసం తన వంతుగా కృషి చేస్తున్నానని ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ సమితి రాష్ట్ర మీడియా సెల్ అధ్యక్షులుగా నియమించిన సమితి రాష్ట్ర అధ్యక్షుడు రూబీ స్టీవెన్ సన్ ప్రధాన కార్యదర్శి తెలంగాణ వెంకన్నలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా సదులబతుకమ్మ సంబురాలు

మోత్కూరు, ప్రభాతవార్త :



మోత్కూర్ మండలం మున్సిపాలిటీ కేంద్రాల్లో సద్దుల బతుకమ్మ పండుగను ఆదివారం ఘనంగా నిర్వహించారు. పట్టణాల నుండి పల్లెటూర్లకు ఉదయాన్నే చేరకున్న మహిళలు మరియు గ్రామంలో ఉన్న మహిళలు చేల్లలో దొరికే ముత్యాలపువ్వు, గునుగుపువ్వు, బంతిపువ్వు, చామంతపువ్వు, తంగేడుపువ్వులతో సద్దుల బతుకమ్మనే పేర్చి బతుకమ్మతో గంగమ్మ తల్లిని చెరువు కట్టల వద్దకు తీసుకెళ్లి సబ్బన్న జాతుల వారు ఒకే వేదికపైకి చేరుకోవడంతో గ్రామాలలో పట్టణ కేంద్రంలో సంతోషాలు వెలిబుచ్చాయి. చిన్నారులతో మహిళలు బతుకమ్మను ఆడుతూ సంబరాలను అకాశాన్ని మిన్నంటే విధంగా విద్యుత్తు వెదజల్లే కాంతుల మధ్యన సద్దుల బతుకమ్మ ఘనంగా నిర్వహించారు.

## ఘనంగా తుర్కపల్లి మండలంలో సద్దుల బతుకమ్మ వేడుకలు

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండల కేంద్రంతోపాటు మండలంలోని అన్ని గ్రామాల్లో ఆదివారం సద్దుల బతుకమ్మ పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామాల్లో మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి నూతన వస్త్రాలను ధరించి గ్రామ ప్రధాన చౌరస్తాలో బతుకమ్మ ఆటలు ఆడి అనంతరం పోయి రావమ్మ గౌరమ్మ అంటూ చెరువులో నిమజ్జనం చేసి వీడుకోలు పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూక్యా సుశీల, ఎంపీటీసీలు బోర్రెడ్డి వనజ, సర్పంచ్ పడాల వనిత, సర్పంచులు, ఎంపీటీసీలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బీర్ల ఐలయ్యకు దసరా శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

మోటకొండూరు ప్రభాతవార్త:



మోటకొండూరు ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్యను యాదగిరిగుట్టలో వారి నివాసంలో శనివారం మోటకొండూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనంతర నవీన్ రిడ్డి, సిరబోయిన మల్లేష్ యాదవ్, బుగ్గ శ్రీనివాస్, గడ్డం వెంకటేష్, పల్లె శ్రీనివాస్, ప్రతి కంఠం గౌతమ్ రాజు, భాస్కరుని వంశీధర్ రాజు, జంపాల నాగచందర్, శివ రమేష్, భాస్కర్, మంజూరు ఖాన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

మోటకొండూర్ ప్రభాతవార్త:



ప్రతి ఏటా అమావాస్య రోజు ఎంగిలిపూల బతుకమ్మతో ఆరంభమయ్యే బతుకమ్మ వేడుకలు, తొమ్మిదవ రోజు సద్దుల బతుకమ్మ సంబరాలతో ముగిశాయి. సద్దుల బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటేలా నిర్వహించిన మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో సద్దుల బతుకమ్మ వేడుకలు ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు. తీరొక్క పూలతో పేర్చి బతుకమ్మ గంగమ్మ ఒడికి చేరింది.




## రాజాపేటలో సద్దుల బతుకమ్మ సంబరాలు

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలంలో సద్దుల బతుకమ్మ సంబరాలు అన్ని గ్రామాలలో ఘనంగా జరిగాయి. ఆదివారం ఉదయం నుండి వేడుకలు ప్రారంభమయ్యాయి. వివిధ రకాల పూలను సేకరించి పోటీపడుతూ బతుకమ్మలను అందంగా పెద్దగా ఏర్పాటు చేశారు. రాజాపేటకు చెందిన ఉప్పల స్వప్న శ్రీదుర్గామాత అమ్మవారి బతుకమ్మను ఏర్పాటు చేసి ప్రతి ఏడాది మాదిరిగానే ఈసారి కూడా వినూత్నంగా సద్దుల బతుకమ్మను తయారు చేయడం పట్ల అందరి మన్ననలు పొందారు. బతుకమ్మలను ప్రధాన కూడళ్లలో దేవాలయాల వద్ద ప్రత్యేక స్థలాలలో ఏర్పాటుచేసిన సద్దుల బతుకమ్మ వేడుకలు జరుపుకున్నారు. పండుగ సందర్భంగా బంధువులు ఆప్తులు వివిధ ప్రాంతాలలో నివసిస్తున్న స్థానికులు గ్రామాలకు వచ్చి పండుగలో పాల్గొన్నారు. కొత్త బట్టలు ధరించి బతుకమ్మ పాటలు పాడుతూ చుట్టూ తిరుగుతూ ఉత్సాహంగా పండుగ జరుపుకున్నారు. అనంతరం సమీప కాలువలు చెరువులలో బతుకమ్మలను నిమజ్జనం చేసి ప్రసాద వితరణ చేశారు. పండుగ సందర్భంగా గ్రామపంచాయితీ వారు తగు ఏర్పాటు చేశారు.

## కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శిగా జూకంటి వీరయ్య

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలంలోని పారుపల్లి గ్రామానికి చెందిన జూకంటి వీరయ్యను కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శిగా అదివారం నియమించారు. గ్రామ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు శాలువాతో సత్కరించారు. తన ఎన్నికకు సహకరించిన బీర్ల ఐలయ్యకు జిల్లా అధ్యక్షులు అన్నం సంజీవరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి, ఐలయ్య గెలుపు శాయ శక్తుల కృషి చేస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ నాయకులు భూపతి యాదగిరి, గ్రామ శాఖ అధ్యక్షులు బాల మల్లేశం, మాజీ సర్పంచ్ బక్కయ్య, సీతాల వీరయ్య, నరసింహులు, తిరుపతి, సిద్దులు తదితరులు పాల్గొన్నారు.

# దుర్గమ్మ ఆశీస్సులతో అందరు చల్లగా ఉండాలి

హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 22 (ప్రభాతవార్త)

కనకదుర్గమ్మ ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరు చల్లగా ఉండాలని హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. ఆదివారం హుజూర్‌నగర్‌పట్టణంలోని కనకదుర్గ దేవాలయంలో దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి తన తండ్రిగారి పేరిట నెలకొల్పిన అంకి రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వేలాది మందికి అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాటా ్లడుతూ తెలంగాణ పండుగ అయిన విజయద శమి సందర్భంగా 9రోజుల పాటు నవరాత్రి ఉత్సవాలు నిర్వహించడం తెలంగాణ సా ంప్రదాయం అన్నారు. ఈ కార్యక్రమంలో అన్నదానం చేయడంఎంతో ఆనందంగా ఉందన్నారు. పండుగ వేళ భక్తులకు, పేదలకు అన్నదానం, నిత్యావసర వస్తువులు ఇస్తే అందరి ఇండ్లలో పండుగ జరుగుతుందని అన్నారు. పేదలకు, భక్తులకు సహాయం చేయడానికి పట్టణంలోని ముఖ్యులు ముందుకు రావాలన్నారు.



అంతకుముందు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలోఅయ య్యప్ప భక్తులు ఎమ్మెల్యే సైదిరెడ్డిని కలిసి అయ్యప్ప భక్తుల పడిపూజ కార్యక్రమంలో పాల్గొనాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి కొప్పు ల సైదిరెడ్డి, కౌన్సిలర్లు గుండా ఫణికుమారి, ఎరగాని గురవయ్య, బిఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, ఆలయ కమిటి చైర్మన్‌బాచిమంచి కొండయ్య, కమిటి సభ్ యులు, భక్తులు పెద్ద సంఖ్యలో




## వైభవంగా శతచండీ మహా రుద్రయాగం

మేళ్ళచెరువు అక్టోబర్ 22 (ప్రభాతవార్త)



స్థానిక శ్రీదుర్గాదేవి ఆలయ ప్రాంగణంలో దసరా శరన్నవరాత్రుల ఉత్సవ కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం శత చండీ మహారుద్రయాగం, మహా గణపతి హోమ ం, లక్ష్మీనరసింహ హోమం, చండీహోమం, శ్రీచక్ర అర్చన, సహస్రనామ కుంకుమార్చనలు, పంచామృత అభిషేకములు, నిత్యపూర్ణాహుతి, హారతులు, అన్న ప్రసాద వితరణ, భజనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. ఈ కార్య క్ర మాల్లో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, భానుకిరణ్‌శర్మ, శివవిఘ్నవర్ధనశర్మ, శివధనుంజయశర్మ, ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు, సురేంద్ర శర్మ, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## విజయదుర్గ ఆలయంలో సద్దుల బతుకమ్మ ఉత్సవాలు

నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 22 (ప్రభాతవార్త)



తెలంగాణ సాంప్రదాయ పండుగ అయిన బతుకమ్మ ఉత్సవాల్లో భాగంగా చివరిరోజు ఆదివారం సద్దుల బతుకమ్మ పండుగను అంగరంగ వైభవంగా జరిపారు. పట్టణంలోని విజయదుర్గ ఆలయం, అన్నపూర్ణ, విశ్వేశ్వర ఆలయం, 14వ వార్డులో, విద్యానగర్, శివాజీనగర్, నర్సయ్య గూడెం, చింతబండ తదితర ప్రాంతాల్లో మహిళలు తంగెడు, జిల్లేడు, బంతి, చామంతి, గునుగు, గులాబి, పలురకాల పూలతో రంగు రంగుల బతుకమ్మలను రూపొందించిఆయా దేవాలయాల వద్దకు చేరుకొని ఒకచోట పేర్చి సాంప్రదాయబద్ధంగా బతుకమ్మ పాటలు ఆడుతూ పాడుతూ నృత్యాలు చేశారు. ముఖ్యంగా యువతులు సినిమా పాటలతో బతుకమ్మలు ఆడారు. ఈ సందర్భంగా కొన్నిచోట్ల అందమైన బతుకమ్మలను తయారు చేసిన వారికి బహుమతులను అందజేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటి, పోలీస్, ఎస్ఐ పరమేష్ ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు.

## పెంచికల్‌దిన్నలో పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 22 (ప్రభాతవార్త)



నేరేడుచర్ల మండలం పెంచికల్‌దిన్న గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1996–2000 సంవత్సరంలో విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి ఆత్మీయ సమ్మేళన కార్య క్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆనాటి తరగతి సంఘటనలు, సంభాషణలు, సంతోషాలతో తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం విద్యార్థులు తమ గురువులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీహరి, భిక్షం, గురువులు, గౌరయ్య, మధుమూర్తి, సుగుణ, మహమ్మద్ అలీ, అప్పటి విద్యార్థులు రమేష్, ప్రవీణ్, వి.సైదులు, బాషా,హరి, రాధిక, శ్రీదేవి, కుసుమ తదితరులు పాల్గొన్నారు.

## శరన్నవరాత్రి ఉత్సవాల్లో చండీ హోమం

నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 22 (ప్రభాతవార్త)



దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 8వరోజు ఆదివారం నేరేడుచర్లలో శ్రీవిజయదుర్గ ఆలయం, అన్నపూర్ణ విశ్వేశ్వరాలయంలలో అమ్మవారిని దుర్గాదేవిగా అలంకరించారు. ఆలయ పూజారులు మొలుగు శ్రీనివాసాచార్యులు, ఉగ్రదండి శివప్రసాదశర్మల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. శ్రీవిజయదుర్గ ఆలయంలో వేద మంత్రాలతో సాంప్రదాయసిద్ధంగా భక్తి శ్రద్ధలతో శ్రీచండీ సప్తశతి హోమాన్ని నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## ఘనంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు

హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 22 (ప్రభాతవార్త)



హుజూర్‌నగర్ పట్టణంలోని సీతారాంనగర్, పాత యాదవబజార్‌లలో దేవీ శర న్నవరాత్రి ఉత్సవాల సం దర్భంగా భక్తులకు అన్నదాన కార్య క్రమాలు నిర్వహించారు. యాదవబజార్‌లో జరిగిన కార్య క్రమంలో ఐఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్నగౌడ్, ఎంపిపి గూడెపు శ్రీనివాస్, ఆదెర్ల శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ పట్టణ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్, శివరాం, బంటు సైదులు, గిరిబాబు, షేక్ సైదా, కోల మట్టయ్య, ఐల వెంకన్నగౌడ్‌లు పాల్గొన్నారు. సీతారాంనగర్‌లో జరిగిన అన్నదాన కార్య క్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి, మాజీ మున్సిపల్ చైర్మన్ చిలకగాని శ్రీనివాస్‌గౌడ్, కౌన్సిలర్లు కోతి సంపత్‌రెడ్డి, గాయత్రి భాస్కర్, అమరబోయిన సతీష్, వేముల వరలక్ష్మి నాగరాజు, వెలిదండ సరిత వీరారెడ్డి, కార్యక్రమం నిర్వాహకులు నాగలక్ష్మి చంద్రశేఖర్, నాయకులు కొమరబోయిన వెంకట్, చిక్కుళ్ల సాయికుమార్, వినయ్, సురేష్, రాము, రమేష్, వంశీ, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# దుర్గాదేవిగా భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు

మఠంపల్లి అక్టోబర్ 22 (ప్రభాతవార్త)



శ్రీదేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలకేంద్రంలోని కనకదుర్గ ఆలయంలో అమ్మవారు ఆదివారం దుర్గాష్టమి సందర్భంగా దుర్గాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఉదయం ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు కన్నుల పండువగా జరిగాయి. అమ్మవారి గ్రామోత్సవ కార్యక్రమం ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో శోభాయమానంగా జరిగింది. సాయంత్రం ఆలయప్రాంగణంలో వందలాది మహిళలచే నిర్వహించిన బతుకమ్మ కార్య క్రమం పలువురిని అలరించింది. ప్రధాన రహదారి వెంట కమిటివారి ఆధ్వర్యంలో రంగు రంగుల విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. సోమవార ం దసరా ఉత్సవాల సందర్భంగా ఆలయానికి రానున్న వేలాది మంది భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కమిటి సభ్యులు తెలిపారు.

## అనుములగూడెంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు

హుజూర్‌నగర్‌రూరల్ అక్టోబర్ 22 (ప్రభాతవార్త)



హుజూర్‌నగర్ మున్సిపాల్టీ పరిధిలోని అనుములగూడెంలో దేవీ నవరా త్రి ఉత్సవాల చివరిరోజు ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేసి భక్తులకు అన్నదాన కార్య క్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్న రామాలయం యూత్ సభ్యులను ఆయన అభినందించారు. విజయదశమి పండుగను అందరు సుఖ శాంతులతో నిర్వహించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దుర్గ ఉత్సవ నిర్వాహకులు రామాలయం యూత్ కమిటి, నాయకులు సిద్ధార్థరెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.

## భవాని యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదానం

నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 22 (ప్రభాతవార్త)



నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలోని 2వ వార్డులో భవానీ యూత్ ఆధ్వర్యంలో దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మహా అన్నదాన కార్యక్రమాన్ని ఎస్ఐ పరమేష్ ప్రారంభించారు. దాతలు కొనతం చినవెంకటరెడ్డి మంజుల, కొనతం కృష్ణారెడ్డి సంధ్య, కట్ట గణేష్‌రెడ్డి జ్యోతి దంపతులఆధ్వర్యంలో 19వ వార్షికోత్సవ మహా అన్నదాన వితరణ కార్య క్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సారి కూడా అన్నదాన కార్య క్రమం విజయవంతం అయిందని దుర్గాదేవి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు రణపంగు నాగయ్య, బచ్చలకూరి ప్రకాష్, గ్రంథాలయ అభివృద్ధి కమిటి చైర్మన్ గుర్రం మార్కండేయ, నాయకులు పాండునాయక్, ఇంజమూరి శ్రీకాంత్, భవాని మాలధారణ సభ్యులు, మహిళలు, కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

### తెలంగాణ సాంస్కృతి చిహ్నం ఈ పండుగ

**పెంచికల్‌పేట్ ,ప్రభాతవార్త :**

పెంచికల్‌పేట్ మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం ఆడపడుచుల పండుగ తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచేది బతుకమ్మ పండుగ. తెలంగాణ ఆడపడుచులు అంతా సంబరంగా జరుపుకునే వేడుక. బంధాలను, అనుబంధాలను గుర్తు చేస్తూ, ప్రకృతి ఆరాధిస్తూ తెలంగాణ సాంస్కృతికి వారసత్వాన్ని ప్రపంచానికి చాటిచెప్పే పండుగ బతుకమ్మ పండుగ. ఇదో పూల పండుగ, ప్రకృతిక పూజించే పండుగ. తొమ్మిది రోజుల పాటు ఆడి పాడి గౌరీ దేవికి అత్యంత భక్తి శ్రద్ధలత పూజించే తెలంగాణకే ప్రత్యేకమైన పూ సంబరం బతుకమ్మ పండుగ. తొమ్మిది రోజుల పాటు సాగే పూల ఉత్సవం బతుకమ్మ ఆశ్వయుజ అమావాస్య నాడు ఎంగిలిపూల బతుకమ్మగా ప్రారంభమయ్యే సంబరాలు తొమ్మిది రోజుల పాటు సాగి సద్దుల బతుకమ్మ రోజు గౌరమ్మను సాగనంపడంతో ముగుస్తాయి. ఈ తొమ్మిది రోజుల పాటు మహిళలు చేసే హడావిడి అంతా ఇంతా కాదు. ప్రకృతిలో లభించే ప్రతి పువ్వు ఏరికోరి తెచ్చి. రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి. గౌరీ దేవిని తమ ఆట పాటలతో పూజిస్తారు. అందరూ కలిసి సంతోషంగా పాటలు పాడుతూ, బతుకమ్మ ఆటలు ఆటలు ఆడతారు. ఒకరు పాడుతుండే మిగతా వారంతా వారికి వంత పాడతాఉ. ఎంగిలి పూల బతుకమ్మతో ప్రారంభమయ్యే ఈ వేడుకలు



సద్దుల బతుకమ్మతో ముగుస్తాయి. పితృ అమావాస్య రోజు పెద్దలను పూజించుకుంటూ, అదే సమయంలో బతుకమ్మలను పేర్చి మహిళలు సంబరాలు జరుపుకుంటారు.

## సెల్‌ఫోన్ అప్పగింత



**కాగజ్‌నగర్ రూరల్,ప్రభాతవార్త :**

కాగజ్‌నగర్ మండలం సీతానగర్ గ్రామానికి చెందిన మౌల్కర్ నారాయణకు సంబంధించిన రెడ్మి 9 ప్రైమ్ మొబైల్ పోవడంతో అతను ఈస్‌గాం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ట్రేస్ చేసి బాధితులని అప్పగించినట్లు ఈస్‌గాం ఎస్ఐ రామన్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మొబైల్ పోయినా లేదా దొంగిలించబడిన ప్రతీ ఒక్కరూ కూడా త్వరగా స్పందించి సీఈఐఆర్ పోర్టర్‌లో ఫిర్యాదు నమోదు చేస్తే మొబైల్ ట్రేస్ అవ్వడానికి అవకాశం ఉంటుందని అని, సీఈఐఆర్ పోర్టల్ నందు నమోదు చేయుటకు పోయిన మొబైల్‌లో ఉన్న సిమ్ నంబర్‌తో కొత్త సిమ్ తీసుకొని, ఆ మొబైల్ యొక్క ఐఎంఈఐ నంబర్ తీసుకొని మీసేవాకు వెళ్లి ఆన్‌లైన్‌లో అప్లై చేసుకోవాలని తెలిపారు. ఎస్ఐ వెంట పోలీస్ కానిస్టేబుల్ నయీం ఉన్నారు.

# అంబరాన్ని అంటిన బతుకమ్మ సంబరాలు

## రంగు రంగుల పూల బతుకమ్మలతో పాల్గొన్న మహిళలు

***హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 22 ప్రభాతవార్త***

తెలంగాణ రాష్ట్ర పూల పండగగా పేరు పొందిన బతుకమ్మ పండుగ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆదివారం మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్య ్యంలో మహిళలకు బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ వేడుకలలో తీరొక్క పూలతో అందమైన బతుకమ్మలను తయారు చేసి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ముందుగా గౌరీ పూజ చేసి మహిళలు బతుకమ్మ పాటలు, నృత్యాలు చేస్తూ అలరించారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ దసరా పండుగ సందర్భంగా నిర్వహిస్తున్న బతుకమ్మ ఉత్సవాలల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనడం అభినందనీయమన్నారు. బతుకమ ్మ ఉత్సవాల్లో పాల్గొని విజేతలైన వారికి నగదు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో



మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చన రవి, మాజీ గ్రంధాలయ చైర్మన్ పిన్నెల్లి సంపత్, పట్టణ ప్రముఖులు పాల్గొనా ్నరు.

## బిఆర్‌ఎస్, బిజెపి నుండి కాంగ్రెస్‌లో చేరిక

***మంథని - ప్రభాతవార్త***



మంథని మండలం లక్కేపూర్ గ్రామానికి చెందిన బిజెపి మండల ఇంఛార్జీ తోట మధూకర్, తోట పాపయ్య, బిఆర్‌ఎస్ పార్టీ నాయకుడు దువాసి రవిందర్, అడప అశోక్ ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే శ్రీదర్‌బాబు పార్టీ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీవిజయం కోసం ప్రతి ఒక్క కార్యకర్త కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్ీ ్టఅధ్యక్షుడు అయిలి ప్రసాద్, ఎంపిపి కొండ శంకర్, మాజీ ఎంపిటిసి పర్వతాలుయాదవ్, కాంగ్రెస్ నాయకులు మంథని సత్యం, జనగామ నర్సింగరావు, కుడుదుల వెంకన్న, తోకల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## 11వేల మద్యం పట్టివేత

***మిర్యాలగూడ క్రైం, అక్టోబర్ 22 ప్రభాతవార్త***

హైద్రాబాద్ నుండి గుంటూరుకు రైలుల్లో అక్రమంగా తరలిస్తున్న మద్యం బాటిళ్లను అదివారం రైల్వే పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. రైల్వే సిఐ పివి హింగాలే తెలిపిన వివరాల ప్రకారం గుంటూరు జిల్లాకు చెందిన ఎస్‌కె జాని, వంశీకృష్ణ, అవినాష్‌లు కలిసి రైలుల్లో తెలంగాణ నుండి ఎపికి 48బీర్లు, 5 విస్కీసీసాలు తరలిస్తున్నట్లు తెలిపారు. పట్టుబడిన మద్యం విలువ సుమారు 11వేల 200 ఉంటుందని తెలిపారు. మద్యాన్ని మిర్యాలగూడ ఎక్సైజ్ ఎస్ఐ రామకృష్ణకు అప్పగించినట్లు తెలిపారు. అమె వెంట ఎఎస్ఐ హుస్సేలున్నారు.



## ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షుడిగా నర్సయ్య

***ధర్మపురి,ప్రభాతవార్త :***



ధర్మపురి మండల ట్రాక్టర్ యూనియన్ కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకోగా అధ్యక్షుడిగా చిర్నేని నర్సయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ ్యా డు.ప్రధాన కార్యదర్శిగా గాండ్ల రమేష్,గౌరవ అధ్యక్షులుగా జెల్ల బుచ్చన్నలు ఎన్నిక ్యయ్యా రు.నూ తనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని యూని యన్ సభ్యులు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## కొడిమ్యాల మండలంలో అంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

***కొడిమ్యాల,ప్రభాతవార్త :***

కొడిమ్యాల మండలంలో సద్దుల బతుకమ్మ సంబరాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఎంగిలిపూల బతుకమ్మతో మొదలైన సందడి సద్దుల బతుకమ్మ వేడుకతో ముగిసాయి.తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలతో వీధులు పూల వనంగా మారాయి.మహిళలు యువతులు,చిన్నారులు,నూతన వస్త్రాలు ధరించి బతుకమ్మ చుట్టూ తిరుగుతూ ఆడుతూ పాడారు.అనంతరం గ్రామాల్లోని చెరువుల్లో నిమగ్నం చేశారు.తంగేడు గునుగు పూలు బంతిపూలు పట్టుకుచ్చులు వివిధ రకాల ప్రకృతి పూలతో పేర్చిన బతుకమ్మలతో ఆడపడుచులు ఆధ్యాత్మికతను చాటారు.బతుకమ్మతో గౌరమ్మను నుంచి పాటలు పాడి ఆటలు ఆడారు.బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అని సాగే ఈ పాటలో మహిళలు కష్టసుఖాలు,ప్రేమ,స్నేహ ఈ బంధం ఆప్యాయతలు భక్తి



భయం చరిత్ర పురాణాలు మేళ వించాయి.మనలోని వివిధ గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గస్తీ తిరిగారు.గ్రామాల్లో వీధిలైట్లతో సుందరంగా అన్ని ఏర్పాట్లు చేశారు.

## అమ్మవారికి పూలంగి సేవా

***జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :***

జగిత్యాల జిల్లా కేంద్రంలోని శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రోత్సవాలలో భాగంగా ఆదివారం 8వ రోజు మహాగౌరి దేవి,పూలంగి సేవలో భక్తులకు దర్శనమిచ్చారు.పట్టణంలోని శ్రీభక్త మార్కండేయ ఆలయం ఆవరణలో ప్రతిష్టించిన శ్రీ చక్ర సమేత గాయత్రి దుర్గాదేవికి ఉదయం నిత్యపూజ,మంత్రపుష్పం,మాతలకు సుహాసిని పూజ,చండి హావనం,జీవనలక్ష్మి బతుకమ్మ పూలంగి సేవలో వివిధ రకాల పుష్పాలతో అమ్మవారిని పూలంగి సేవలో అలంకరించగా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పూలంగి సేవలో అమ్మవారిని దర్శించుకున్నారు.ఆలయంలో వేద బ్రాహ్మణుల మంత్రోత్సరణల మద్య ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మహిళలు,భక్తులు,కార్యనిర్వాహక సభ్యులు పాల్గొన్నారు.

# గెలుపే లక్ష్యంగా పనిచేయండి

**మొదటి పేజి తరువాయి**

ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ మండల వ్యాప్తంగా ఉన్న బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలకి దిశానిర్దేశం చేశారు ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో తెల్లం వెంకట్రావు గెలవుకోసం ప్రతి కార్యకర్త శక్తి వంచనలేకుండా పని చేయాలని తెలంగాణ అభివృద్ధి కేసిఆర్ వలనే జరిగింది అయన రూపోందించిన పథకాలు ప్రతి ఇంటికికి చేరాయి అని దానిని ప్రజలకి గుర్తు చేస్తు ప్రతిఒక్కరికి వివ రించాలని అన్నారు అలాగే బిఆర్ఎస్ మ్యా నిఫ్యేస్టోలో లేని పథకాలు అమలు చేసింది అనేది తెలియచేప్పాలన్నారు అధికారంలో ఉన్నా రాష్ట్రాల్లో అమలు చేయని కాంగ్రెస్ ఇక్కడ పథకాలు అములు చేస్తా అని మాయమాటలు చెబుతు న్నారు అని అలాంటివి నమ్మి మోస పోవద్దు అన్నారు రైతులకి అక్కున చేర్చుకోని నిరంతర కరెంట్‌తోపాటు రైతుబంధు,రైతుభీమ వంటి పథకాలతో ఇంటి ఇంటికి నీరు అందించిన విషయం గుర్తుంచుకోవాలి అని గ్రామ పంచాయతీలో పెంపుతో గ్రామాల అభివృద్ధి జరిందె అన్నారు అనంతరం ములుగు జిల్లా అద్యక్షుడు కాకులమర్రి లక్ష్మణబాబు మాట్లా డుతూ క్లిష్ట పరిస్థితుల్లో పార్టీ జిల్లా పగ్గాలు అందించింది అని దానిని నిబెట్టు కునేందుకు నాతోపాటు బిఆర్ఎస్ శ్రేణులు అంతా కృషి చేయాలని ఇటు భద్రాచలం, అటు ములుగులో ఇద్దరు అభ్యర్దులని గెలిపించి కేసిఆర్‌కి కానుకగా అందించాలని దానికోసం ఇప్పటి నుండే ప్రతిఒక్కరు శక్తివంచన లుకుండా పనిచేసి వారిని ఎమ్మెల్యే లుగా చూడా లన్నారు. అనంతరం భద్రాచలం నియోజకవర్గ





అభ్యర్థి తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ కేసిఆర్ చేసిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకి వివరించి బుత్‌లె వల్‌లో కమీటీ సభ్యలు ఇప్పటినుంచే కష్టపని పనిచేయాలని నన్ను గెలిపిస్తే నియోజక వర్గానికి అభివృద్ధి అంటే చూపిస్తాను అని ఇక్కడ గెలపు కేసిఆర్ కానుకగా అందించి నిధులు తెచ్చి అభివృద్ధి చేసు కుందాం అని కాంగ్రెస్ సాద్యం కాని హామీలు ఇచ్చి లబ్ది పోందాలని చూస్తు న్నారు. ఈకార్య క్రమంలో మండల అద్యక్షుడు గంపా రాంబాబు, కార్యదర్శి పిలా రిశెట్టి మురళి, పల్లా బుచ్చయ్య, మానె రామకృష్ణ,గోడవర్తి నర్సింహా మూర్తి, చిడెం రవి కుమార్,తుర్స సూరిబాబు, పూజారి ఆదిలక్ష్మీ, పూనెం శ్రీదేవి,గోర్ల శ్రీను, ముదుంబా శ్రీనివాస్ తదితరులు పాల్గోన్నారు.



# కమలం ఫస్ట్ లిస్టు రిలీజ్

**మొదటి పేజి తరువాయి :**

ఉండగా మొదటి విడుతలోనే 9 నియోజక వర్గాలకు అభ్యర్థులను ప్రకటించగా పరకాల, నర్సంపేట, ములుగు మూడు నియోజకవర్గాలను పెండింగ్‌లో పెట్టింది. చారిత్రాత్మకమైన ఓరుగల్లు నగరంలో వరంగల్ పశ్చిమ సీటును హన్మకొండ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షురాలు రావు పద్మకు కేటాయించారు. అలాగే తూర్పు నియోజకవర్గ సీటును ఎర్రబెల్లి ప్రదీప్‌రావును ఖరారు చేసింది. కాగా మొదటి విడుతలో బిజెపి అదిష్టానం ఓరుగల్లు ఉమ్మడి జిల్లాలో బీసీలకు మొండి చేయి చూపించడంలో జిల్లాలోని కొన్ని నియోజకవర్గాల్లో తనకే టిక్కెట్ వస్తుందని భావించిన బిజెపి బీసీ నేతలు నిరుత్సాహంలో ఉన్నారు. కాగా ఖారారైన అభ్యర్థుల అను చరులు ఆయా నియోజక వర్గాల్లో సీట్లు పంచి బాణా సంచా కల్చి సంబ రాలు జరుపుకున్నారు. జిల్లా లోని ఎస్సీ, ఎస్టీ రిజర్వ్ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించగా ఎస్టీ రిజర్వేషన్ అయిన ములుగు మాత్రం పెండింగ్‌లో ఉంచింది. వర్దన్న పేటకు కొండేటి శ్రీధర్(ఎస్సీ), స్టేషన్ ఘన్‌పూర్ కుండె విజయరామారావు (ఎస్సీ), మహబూ బాబాద్ జాటోతు హుస్సేన్ నాయక్ (ఎస్టీ), డోర్నకల్ భూక్య సంగీత(ఎస్టీ), పాలకుర్తి లేగ రామ్మో హన్‌రెడ్డి (ఓసీ), భూపాలపల్లి చందు పట్ల కీర్తిరెడ్డి(ఓసీ), జనగామ ఆరుట్ల దశమంత రెడ్డి(ఓసీ), తూర్పు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు(ఓసీ), వరంగల్ పశ్చిమ రావు పద్మ(ఓసీ)లకు అదిష్టానం అవ కాశం కల్పించారు. మిగిలిన నర్సంపేట పరకాలలో బీసీ అభ్యర్థులను బీసీ అభ్యర్థులను ప్రకటించాలనే యోచ నలో అదిష్టానం ఉన్నట్లు తెలస్తోంది. ములుగు నియోజక వర్గం ఎస్సీకి రిజర్వ్ కాగా పోటీ ఎక్కువగా ఉండటంతో పెండింగ్‌లో పెట్టినట్లు తెలుస్తోంది. కాగా బీసీలకు అత్యధిక సీట్లు కేటాయి స్తామని బీసీనే ముఖ్యమంత్రి చేస్తామనే నినాదంతో ముందుకు వెళ్లాలని యోచిస్తున్నా బిజెపి అదిష్టానం ఓరుగల్లు ఉమ్మడి జిల్లాకు టిక్కెట్ల కేటాయింపులో ఐదుగురు ఓసీలకే పెద్దపీట వేయడం పట్ల బీసీ అగ్రనేతలు అసంతృప్తితో రగులుతున్నారు.



# ఆయుధ పూజ చేసిన ఎస్పీ

భూపాలపల్లి, అక్టోబర్22, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా అర్మడ్ రిజర్వు ప్రధాన కార్యాలయంలో ఆదివారం ఎస్పీ కిరణ్ ఖరే దుర్గాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆయుధ పూజ, వాహన పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసులు దుష్టశిక్షణ శిష్ట రక్షణకు కట్టుబడి ఉండాలని, శాంతిభద్రతల పరిరక్షణలో రాజీ లేకుండా వ్యవహరించాలని, రాబోయే ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించాలన్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా విజయదశమి పండుగను జరుపుకుంటారని పేర్కొన్నారు. సమాజంలో చెడును పారద్రోలేందుకు పోలీసు విభాగం కృషి చేస్తుందని అన్నారు. జిల్లా ప్రజలకు, పోలీసులకు దసరా పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ వేముల శ్రీనివాస్, డీఎస్పీ రాములు, భూపాలపల్లి సీఐ రాంనర్సింహారెడ్డి, రిజర్వ్ ఇన్స్పెక్టర్ నగేష్, కిరణ్, రత్నం, శ్రీకాంత్, ఆర్ఎస్ఐ శివ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# క్రీడలతో మానసికోల్లాసం

**జిల్లా ఎస్పీ గౌస్ ఆలం**

**క్రికెట్ ఆడిన ఎస్పీ, ఓఎస్‌డి, డిఎస్పీ**

ములుగు, అక్టోబర్ 22, ప్రభాతవార్త :

క్రీడలతో మానసికోల్లాసం కలుగు తుందని జిల్లా ఎప్పీ గౌస్ ఆలం అన్నారు. పోలీసుల అమర వీరుల దినో త్సవం పురస్కరించుకొని జాకారం లోని జిల్లా పోలీస్ ట్రైనింగ్ సెంటర్ మైదానంలో జిల్లా లోని పోలీస్ అధికారులతో కలిసి క్రికెట్ ఆడారు. ఎస్పీ తో పాటు ఓఎస్‌డి, డిఎస్పిలు క్రికెట్ ఆడి పోలీస్ సిబ్బందిలో నూతన ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడటమే కాక శారీరక ఒత్తిడిని తగ్గిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా ఓఎస్‌డి అశోక్ కుమార్, డిఎస్పీ ఎన్. రవీందర్ తదితరులు పాల్గొన్నారు.





# పోయిరా బతుకమ్మ, పోయిరావమ్మ...

**-అంబరాన్నంటిన బతుకమ్మ వేడుకలు**

**-మహిళలతో నిండిన మైదానాలు**

**-పండుగ కోసం ప్రత్యేక ఏర్పాట్లు**

భూపాలపల్లి, అక్టోబర్22, ప్రభాతవార్త

పూల పూల పండుగ పెద్ద బతుకమ్మ చివరి రోజు మహిళా లోకం ఘనంగా నిర్వహించుకున్నారు. తొమ్మిది రోజుల పాటు బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో అలరించిన మహిళాలోకం సద్దుల బతుకమ్మ రోజు ఆదివారం కావటంతో పెద్ద ఎత్తున బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో సంబరాలు జరుపుకున్నారు. తెలంగాణ బతుకమ్మను అత్యంత వైభవంగా బతుకమ్మలను రోజంతా ఉపవాసంతో పేర్చి సద్దుల బతుకమ్మను గంగమ్మ చెంతకు తరలించటం జరిగింది. పలు రకాలకు చెందిన బంతి, చేమంతి, తంగేడు, గుమ్మడి పూలతో పాటు ఆకులతో తయారు చేసిన బతుకమ్మలను మహిళలు, యువతులు అత్యంత భక్తి శ్రద్దలతో తయారు చేసి ఆదివారం సాయంత్రం బ్యాండు మేళాలతో ఒకచోటికి చేర్చి ఆటపాటలతో అలరించారు. భూపాలపల్లి పట్టణంలోని మున్సిపాలిటి పరిధిలోని 30 డివిజన్‌ల పరిధిలో మహిళలు ఆడుకునేందుకు మున్సిపాలిటి పాలక వర్గం పలు ఏర్పాట్లు చేశారు. పట్టణంలోని పాత కూరగాయల మార్కెట్, సుభాస్ కాలనీ, బిఆర్ అంబేద్కర్ స్టేడియం, మిలినియం క్వార్టర్స్, 8 ఇంక్లయిన్ కాలనీ, రామప్పకాలనీల వద్ద గల ఏర్పాటు చేసిన ప్రాంగణాలలో సద్దుల బతుకమ్మను నిర్వహించుటకు మున్సిపాలిటి , సింగరేణి యాజమాన్యం విస్తృతంగా ఏర్పాట్లు చేసింది. పట్టణంలోని పలు కాలనీలకు చెందిన మహిళలు అధిక సంఖ్యలో పాత కూరగాయల మార్కెట్‌తో పాటు సింగరేణి ఏర్పాటు చేసిన పలు ప్రాంతాల్లో అధిక సంఖ్యలో హాజరై సద్దుల బతుకమ్మ వేడుకలను అత్యంత వైభవంగా జరుపుకున్నారు. ప్రధాన రోడ్డుపై రాకపోకలకు ఎటువంటి అటంకం కలగకుండా సీఐ రాంనర్సింహారెడ్డి ఆద్వర్యంలో పోలీసులు తగు చర్యలు చేపట్టారు. ఇదిలా ఉండగా సద్దుల బతుకమ్మను పురస్కరించుకొని పట్టణంలోని ప్రధాన రోడ్డులోని కూడల్ల వద్ద బతుకమ్మను పేర్చటం కోసం అవసరమయ్యే పూలు, పండ్లు ఇతర సామాగ్రిని విక్రయాలు చేపట్టగా ఆదివారం ఆయా ప్రాంతాలు కిక్కిరిసి పోయాయి. కేసిఆర్ చేతిలో బంది అయిన బతుకమ్మ కాదు సంక్షేమ బతుకమ్మ కావాలని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అద్యక్షుడు అప్పం కిషన్ ఆద్వర్యంలో మహిళలు బతుకమ్మ పేర్చారు. పట్టణంలో బతుక మ్మలను ఆడుకు నేందుకు మహిళలు, యువ తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. పట్టణంలో ఎక్కడ చూసినా బతు కమ్మలతో కిటకిట లాడింది.













# రాష్ట్ర ప్రభుత్వ స్కీములన్నీ స్కాములే

## కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం

చిట్యాలరూరల్, అక్టోబర్ 22, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వ స్కీములన్నీ స్కాములుగా మారాయని నకిరేకల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేముల వీరేశం విమర్శించారు.మండలంలోని తాళ్లవెల్లంల, వెంబాయి గ్రామాల్లో ఆదివారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోనే నియోజకవర్గంలో అభివృద్ధి జరిగిందని, గడిచిన ఐదేళ్లలో ప్రస్తుత ఎమ్మెల్యే తన స్వంత లాభం మాత్రమే చూసుకున్నాడని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాల ప్రజలకు లబ్దిచేకూరుతుందన్నారు. ఆరు గ్యారంటీలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. తాళ్లవెల్లంల గ్రామానికి చెందిన ఉప సర్పంచి పామనగుల్ల అంజయ్యతో పాటు పలువురు వార్డు సభ్యులు, నాయకులు, వెంబావి గ్రామంలో పలువురు వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆయన పార్టీలోకి ఆహ్వానించారు. ఆయా కార్యక్రమాలలో సర్పంచులు జనగాం రవీందర్‌గౌడ్, అద్దెల నర్సి రెడ్డి, ఎంపీటీసీ వడ్డేపల్లి లక్ష్మయ్య, మాజీ సర్పంచి వడ్డేపల్లి శ్రీశైలం, చిట్యాల, నార్కట్‌పల్లి మండల అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ, బత్తుల ఊషయ్య గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ కాటం వెంకటేశం, దూదిమెట్ల సత్తయ్య, దుబ్బాక అమరేందర్ రెడ్డి, జడల చిన్న మల్లయ్య, చికిలంమెట్ల సైదులు, ఏనుగు రఘుమారెడ్డి, లింగస్వామి, శోభనర్సింహ తదితరులు పాల్గొన్నారు.





# కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలెవరు బీఆర్ఎస్ లో చేరలేదు

చిట్యాలరూరల్, అక్టోబర్ 22, ప్రభాతవార్త

చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారని కొందరు బీఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారం చేయడాన్ని తాము ఖండిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు నమ్ముల విజయ్‌కుమార్‌గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీకి చెందిన వారికే మళ్లీ కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీ నుంచి చేరికలు అని తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఎస్సీ సెల్ నాయకులు దుబ్బ కుమారస్వామి, ఉపసర్పంచ్ రాచకొండ శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ బండ కిష్టయ్య, సీనియర్ నాయకులు బండ అంజయ్య, సింగిల్విండో డైరెక్టర్ దోర్నాల రామచంద్రం, దేవస్థాన కమిటీ మాజీ చైర్మన్ గోపగోని నర్సింహ, వార్డు సభ్యుడు అంబాల ప్రవీణ్, కాసర్ల నర్సింహ, నమ్ముల వెంకటేశం, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొంతరబోయిన శ్రీకాంత్, మిద్దెల మధు, జోగు వెంకటేష్, బొడిగె రామకృష్ణ, కాసర్ల రాజు, దోర్నాల మహేష్ పాల్గొన్నారు.



# అదుపు తప్పి చెట్టును ఢీకొట్టిన ట్రావెల్స్‌బస్సు

### ప్రమాదంలో ఐదుగురికి గాయాలు

చిట్యాలరూరల్, అక్టోబర్ 22, ప్రభాతవార్త

అదుపుతప్పి ప్రైవేటు ట్రావెల్స్ బస్సు చెట్టును ఢీకొట్టిన ఘటన చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామశివారులో జాతీయ రహదారిపై ఆదివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ నుంచి గుంటూరుకు వెళ్తున్న ఏపీ39 యూపీ5471 నెంబరు గల ప్రైవేటు ట్రావెల్స్ బస్సు పెద్దకాపర్తి శివారుకు రాగానే జాతీయ రహదారిపై అదుపుతప్పి రోడ్డు పక్కకు దూసుకెళ్లి చెట్టును ఢీకొట్టింది. ఈఘటనలో కండక్టర్ నగేశ్, డ్రైవర్ వెంకట్రావుకు తీవ్రగాయాలయ్యాయి. శివాజీ, విజయ్‌కుమార్, సుశాంత్ అనే ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో గాయపడినవారిని నార్కట్‌పల్లి శివారులోని కామినేని ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం జరిగిన బస్సులో మొత్తం 40మంది ప్రయాణికులు ఉన్నారు. డ్రైవర్ అతివేగం, నిద్రమత్తు కారణంగానే ప్రమాదం చోటుచేసుకున్నట్లు ఎస్సై రవి తెలిపారు.






# తెలంగాణలో నిజమైన అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం - వేముల

నార్కట్‌పల్లి, అక్టోబర్ 22 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చిన ఇచ్చిన కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రంలో నిజమైన అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ శాసన సభ అభ్యర్థి మాజి శాసన సభ్యులు వేముల వీరేశం అన్నారు.ఆదివారం మండలంలో ఇంటింటి ప్రచారంలో భాగంగా ఆయన నార్కట్‌పల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కనకదుర్గా కాలనీ అమ్మవారి మండపంలో , ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో వాసవీ భవన్‌లో కొలువుదీరిన అమ్మవారి మంటపాలలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం నెమ్మాని, అక్కెనపల్లి, బాజకుంట, అమ్మనబోలు గ్రామాలలో ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వివిధ పార్టీలకు చెందిన నాయకులు ఆయా పార్టీలకు రాజీనామాలు చేసి వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు.వారికి ఆయన పార్టీ కండువాలను కప్పి ఆహ్వానించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను తప్పక అమలు చేస్తామని అన్నారు. ప్రతి గ్రామంలో కూడా పార్టీని బలోపేతం చేసి నకిరేకల ౯ గడ్డమీద కాంగ్రెస్ జెండాను ఎగురవేయాలని అన్నారు. కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య,మాజి జడ్‌పిటిసి దూదిమెట్లసత్తయ్య, పాశం శ్రీనివాస్ రెడ్డి, ఇడుకుళ్ళ భిక్షమయ్య, దోసపాటి కోటేశ్, సర్పంచ్‌లు చంద్రశేఖర్, రాజు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్‌లోకి చేరికలు

చండూరు.22అక్టోబర్,ప్రభాతవార్త:



మునుగోడు ప్రజలు అభివృద్ధి చేస్తాననే నమ్మకంతో,సిఎం కెసిఆర్ సంక్షేమ పథకాలను చూసి వివిద పార్టీలకు చెందిన కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండలంలో వివిద పార్టీలకు చెందిన కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరినవారికి ఆయన గులాబి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మును గోడు నియోజవకవర్గంలో చేస్తున్న అభివృద్ధిలో భాగస్వాములు కావా లన్నారు. పార్టీలో చేరినవారిలో కాంగ్రెస్‌పార్టీకి చెందిన బొడ్డుపల్లి చిరంజీవి, బొడ్డుపల్లి వెంకటేష్, కొలుకులపల్లి శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి బొడ్డు సతీష్, రైతు సమితి సభ్యులు పాలకూరి రాములు, రైతు సమన్వయ సమితి విభాగం ప్రధాన కార్యదర్శి కంబాలపల్లి వెంకన్న, ఏడవవార్డు సభ్యులు ఉయ్యాల సత్యనారాయణ, బొడ్డుపల్లి సాయికుమార్,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

చండూరు,22అక్టోబర్,ప్రభాతవార్త:



చండూరు మున్సిపల్ కేంద్రంలో గల సన్‌షైన్ పాఠశాల వద్ద ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు ఆదివారం నిర్వహించారు. మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మను అందంగా పేర్చి, సాంప్రదాయ వస్త్రాలు ధరించి బతుకమ్మలు ఆడారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా సహకార సంఘం చైర్మన్ కోడి సుష్మ వెంకన్న,గోన సుమతి,తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌లోకి చేరిక

మర్రిగూడ.22అక్టోబర్,ప్రభాతవార్త:



మర్రిగూడ మండల మేటి చందాపురం, ఇందుర్తి గ్రామంలో బిజెపిపార్టీకి చెందిన పలువురు నాయకులు బిఆర్ఎస్ తీర్థం పుచుకున్నారు. ఆదివారం బిజెపి సీనియర్ నాయకులు గిరి యాదయ్య,చేపూరి యాదయ్య, బొల్లోజు బ్రహ్మచారిలు మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలోచేరారు. పార్టీలో చేరినవారికి ఎమ్మెల్యే గులాబి కండువాలు కప్పి తమ పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తోటకూరి శంకర్ యాదవ్, నామాపురం ఎంపిటిసి సరిత నగేష్, ఇందుర్తి గ్రామ శాఖ అధ్యక్షులు అశోక్ గౌడ్, సీనియర్ నాయకులు లపంగి భిక్షం,దొడ్డి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.